నేటి దినపత్రిక
18వ వసంతంలోకి..
సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
ఆదివారం 24 నవంబరు 2024 పేజీలు 8


## శీతాకాల సమావేశాలపై సీఎం దిశానిర్దేశం



బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఉండవల్లిలోని వారి నివాసంలో శనివారం జరిగిన తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ సమావేశంలో సహచర ఎంపీలతో కలిసి లోక్‌సభ ప్యానెల్ స్పీకర్, బాపట్ల ఎంపి తెన్నేటి కృష్ణప్రసాద్, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి ఇతర ఎంపిలు పాల్గొన్నారు. రాబోయే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టుల గురించి పార్లమెంట్‌లో గట్టిగా గళం వినిపించాలని సీఎం దిశానిర్దేశం చేశారు.

# వసతిగృహాల్లో మరిన్ని వసతులు

### విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాల కల్పన - జిల్లాస్థాయిలో ప్రత్యేక వైద్యుడి నియామకం

### గురుకుల పాఠశాలను సందర్శించిన మంత్రులు గొట్టిపాటి, స్వామి





అద్దంకి, మేజర్‌న్యూస్: సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయస్వామి అన్నారు. సింగరకొండ వద్ద గల అంబేద్కర్ గురుకుల పాఠశాలను మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో కలిసి శనివారం సందర్శించారు. తరగతి గదులు, డార్మెటరీ, వంటగది, భోజనశాలలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి సంతృప్తి వ్యక్తపరిచారు. వసతి గృహంలోని విద్యార్థినులతో ముఖాముఖి మాట్లాడుతూ, వసతి గృహంలో అమలు చేస్తున్న భోజన సదుపాయాలు, వసతి ఏర్పాట్లు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. వసతిగృహంలో వసతి ఏర్పాట్లు పటిష్టంగా అమలు చేయడంతో పాటు విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన విధంగా మెనూను అమలు చేయాలని సూచించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ 1983లో ఎన్‌టి రామారావు గురుకుల పాఠశాలలను స్థాపిస్తే నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరింత ముందుకు

మిగతా 3లో



## సీఎం దృష్టికి ఒంగోలు సమస్యలు

### చంద్రబాబుతో దామచర్ల భేటీ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ భేటీ అయ్యారు. శుక్రవారం అసెంబ్లీ సమావేశాలు ముగిసిన అనంతరం అసెంబ్లీ ఆవరణలోని సిఎం ఛాంబర్‌లో చంద్రబాబుతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పలు విషయాలతో పాటు నియోజకవర్గ సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించారు. నియోజకవర్గానికి సంబంధించిన సమస్యలపై అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు గురించి మాట్లాడారు. ఒంగోలు అభివృద్ధికి పూర్తి స్థాయిలో సహకరించాలని చంద్రబాబును ఎమ్మెల్యే దామచర్ల కోరారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన మంత్రి అనగాని

రేపల్లే, మేజర్‌న్యూస్: వైద్యం భారం కాకుండా సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో బాధితులకు ఉపయోగపడుతుందని రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని బాధితులకు 38.71 లక్షల చెక్కులను ఎల్‌ఓసి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బాధితులకు అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేస్తూ సీఎం చంద్రబాబు పేదలను అక్కున చేర్చుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.







## టీచరమ్మగా మారిన కలెక్టరమ్మ

### బోర్డుపై పిల్లలకు పాఠశాలు చెప్పిన కలెక్టర్

### జడ్పీ పాఠశాల ఆకస్మిక తనిఖీ సమయంలో అద్భుత దృష్యాలు

### విద్యార్థులతో కొంత సమయం సరదాగా గడిపిన కలెక్టరమ్మ



సంతనూతలపాడు, మేజర్ న్యూస్: పిల్లల్లో విద్యా ప్రమాణాలు పెంచడంతో పాటు పాఠశాలలో పారిశుద్ధ్యంపైనా మరింత దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. శనివారం ఆమె సంతనూతలపాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఇంగ్లీషు, గణితంలో పిల్లల పరిజ్ఞానాన్ని ఆమె పరీక్షించారు. ఏకంగా బోర్డుపైన హెచ్చవేతలు (మల్టిప్లికేషన్స్) రాసి వాటిని పరిష్కరించాలని విద్యార్థులకు చెప్పారు. పెద్దయ్యాక ఏమి కావాలనుకుంటున్నారంటూ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రాంగణం మొత్తం కలెక్టర్ కలియదిరిగారు. పాఠశాలలో చేపట్టిన అదనపు తరగతి గదుల నిర్మాణం, ప్రాంగణంలోని ఇండోర్ ఆడిటోరియం నిర్వహణ గురించి ప్రధానోపాధ్యాయురాలిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు, అపార్ ఐడి జనరేషన్లో పురోగతిని కలెక్టర్ ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ ప్రాసెస్ చేస్తున్న ఆన్‌లైన్ విధానాన్ని, ఎదురవుతున్న సమస్యలను పరిశీలించారు. ఓటర్ల జాబితాలో కొత్తగా పేరు నమోదు, తొలగింపు, అడ్రస్ మార్పు కోసం వస్తున్న దరఖాస్తులు, వాటిని పరిష్కరిస్తున్న తీరును ఆమె బిఎల్వోను అడిగి

మిగతా 3లో

## పర్చూరు అభయాంజనేయ స్వామిని దర్శించుకున్న మంత్రులు, ఎమ్మెల్యే ఏలూరి





8 లో...

## ఘనంగా దేవసేన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో గత 23 సంవత్సరాలుగా దేవసేన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కర్లపాలెం ఎంవిరాజుపాలెంలోని శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవాలయంలో కార్తీక మాసం పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. కూనం లక్ష్మయ్య,మున్నం శ్రీకాంత్ రెడ్డి దంపతులు దేవసేన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.అధిక సంఖ్యలో భక్తులు కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## దివ్యాంగుల వారోత్సవ సభను విజయవంతం చేయండి



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణ అంబేద్కర్ భవన్ లో రేపు జరగనున్న దివ్యాంగుల వారోత్సవ సభను జయప్రదం చేయాలని కోరారు. బావపూరి దివ్యాంగుల సేవా సమితి జనసైనికుడు గోగన ఆదిశేషు. బాపట్ల మండలం జిల్లాలమూడి గ్రామంలో దివ్యాంగుల సమావేశం ఏర్పాటు చేసుకొని రేపు జరగనున్న వారోత్సవ సభకు అందరూ తప్పక హాజరు కాగలరని కోరారు . దివ్యాంగులకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దివ్యాంగులకు 6000, 10000,15000 పెన్షన్ పెంచారని తెలిపారు. కగ్గా రామారావు శ్రీనివాసరావు, వెంకట్రావు, శ్రీను,సుధాకర్ రామారావు, సుబ్రమణ్యం, ఖాదర్ వలీ,చంద్రశేఖర్ పాల్గొన్నవారు.

## పద్మశాలి బహూత్తమ సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ఆపదలో ఉన్న పద్మశాలి కుటుంబాలకు ది అద్దేపల్లి భట్టిప్రోలు పద్మశాలీయ బహూతమ సంఘం అన్నివేళలా అండగా ఉంటుందని సంఘ అధ్యక్షుడు బట్టు మల్లికార్జునరావు పేర్కొన్నారు. భట్టిప్రోలు గ్రామంలో నివాసముంటున్న గొట్టుముక్కల సాంబశివరావు(పాములు)రెండు రోజుల క్రితం మృతి చెందారు. విషయం తెలుసుకున్న బహూత్తమ సంఘం సభ్యులు విషయాన్ని సంఘ అధ్యక్షులు మల్లికార్జునరావు తెలిపారు. అనంతరం సాంబశివరావు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పద్మశాలియ బహూత్తమ సంఘం సభ్యులు కవుతరపు శ్రీనివాసరావు, పోలన హేమ కుమార్,మురుగుడు సత్యనారాయణ,జక్కా బాల వెంకట సత్యనారాయణ(బాలాజీ) తదితరులు పాల్గొన్నారు.

# మహారాష్ట్రలో పవన్ ప్రచారం చేసిన ప్రతి చోటా విజయమే



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఉపముఖ్యమంత్రి,జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నిజంగానే పవర్ స్టార్ అనిపించుకున్నాడని, పొలిటికల్‌గా కూడా ఏపీలో పవర్ సాధించటంతో పాటు ప్రక్క రాష్ట్రాల్లో సైతం తన ఎన్‌డీఏ అభ్యర్థుల విజయంలో కీలక పాత్ర పోషించారని జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి సోమరౌతు అనూరాధ అన్నారు.శనివారం విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మహారాష్ట్ర ప్రజలు స్పష్టమైన తీర్పు నిచ్చారని, మహారాష్ట్ర ఎన్నికల్లో ఎన్‌డీఏకు చెందిన మహాయుతి కూటమి విజయం సాధించటం పట్ల శుభాకాంక్షలు తెలిపారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచార బాధ్యతను ప్రధాని మోడీ,పవన్ కళ్యాణ్‌కు అప్పగించారని, ప్రధాని నమ్మకాన్ని పవన్ కళ్యాణ్ వమ్ము చేయలేదన్నారు.

**మహారాష్ట్ర ఎన్నికల్లో పవన్ ప్రచారం ఓ ప్రభంజనం**

మహారాష్ట్ర ఎన్నికల సమయంలో జనసేన అధినేత,పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఏ పీ డిప్యూటీ హోదాలో ప్రచారం చేశారని అనురాధ గుర్తు చేశారు. మహారాష్ట్రలోని అనేక చోట్ల ప్రచారం నిర్వహించి,పలు చోట్ల బహిరంగ సభలు నిర్వహించారన్నారు.పవన్ కళ్యాణ్ అక్కడి ప్రజల మనసులను గెలుచుకొని ఆ ప్రాంత అభ్యర్థుల గెలుపుకు కారణమయ్యారని వివరించారు. సనాతన ధర్మాన్ని రక్షించాలని,బీజేపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని పవన్ కళ్యాణ్ పిలుపు నిచ్చారన్నారు. పూణే,బల్లార్ పూర్, షోలాపూర్,డెత్లూర్, లాతూర్ లలో పవన్ కళ్యాణ్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారని,ప్రచారం నిర్వహించిన ప్రతి ప్రాంతంలోనూ ఎన్‌డీఏ అభ్యర్థులు విజయం సాధించారని చెప్పారు.గతంలో తమిళనాడు ఎన్నికల్లోనూ పవన్ కళ్యాణ్ బీజేపీ తరుపున ప్రచారం చేశారని గుర్తు చేశారు.అక్కడి ప్రజలు పవన్ సిద్ధాంతాలను నచ్చి, ఆయన వ్యక్తిత్వాన్ని మెచ్చి ఓట్లు వేసి గెలిపించారని ఆమె తెలిపారు.

# బిఇసిలో ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం ముగింపు సభ



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో గణిత శాస్త్ర విభాగం వారు నిర్వహించిన ఏ వన్ వీక్ ఇంటర్నేషనల్ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం ఇన్నోవేటివ్ అప్లికేషన్స్ ఆఫ్ మ్యాథమెటిక్స్ శనివారం దిగ్విజయం గా సుసంపన్నమైయింది.బాపట్ల వాసి అంతర్జాతీయ స్థాయిలో గణితశాస్త్రంలో బాపట్ల కు మంచి పేరును, ఘనత ను తెచ్చిన ప్రముఖ గణిత శాస్త్రవేత్త డా. కొమరవోలు చంద్రశేఖరన్ ఎందరో విద్యార్థుల భవిష్యత్తులకు బంగారు బాటలు వేసిన పూర్వ గణితశాస్త్ర విభాగ అధ్యక్షులు డా. నాగళ్ళ ప్రభాకర రావు జయంతి వేడుకలలో భాగంగా నిర్వహించడం జరిగింది. ఆన్లైన్ ద్వారా జరిగినటు వంటి ఈ కార్యక్రమంలో దేశం నలుమూలల నుండి 850మందికి పైగా అధ్యాపకులు నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి రోజు అధిక సంఖ్య లో అధ్యాపకులు పాల్గొని స్పందించటం విశేషం. వివిధ రంగాలలో అపారమైన అనుభవం, నిష్ణాతులైన వక్తలు రిసోర్స్ పర్సన్స్‌గా పాల్గొన్నారు. ఇటువంటి విలక్షణ కార్యక్రమాలు నిర్వహించడంలో మంచి ప్రోత్సాహాన్ని అందించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ నజీర్ కి, బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు కు, కార్యదర్శి మానం నాగేశ్వరరావు కు, బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ ఇతర గవర్నింగ్ బాడీ సభ్యులందరికీ డా.ఆచార్యులు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ నజీర్ ఈ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో పాల్గొన్న అధ్యాపకులకు తమ అభినందనలు తెలియజేస్తూ, సమిష్టి సమన్వయ కృషితో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినటువంటి కన్వీనర్ డాక్టర్ కె.వి.ఎల్.ఎన్. ఆచార్యులు కి, కో-కన్వీనర్ డాక్టర్ టి.శ్రీనివాసరావు కి,కో ఆర్డినేటర్ ఎన్. కరుణాకర్ కి, సీనియర్ అధ్యాపకులు డాక్టర్ పి. విజయ సారధి కి ఇతర అధ్యాపక బృందానికి తమ శుభాకాంక్షలు తెలియజేశారు.

# స్వాతంత్ర్య ఉద్యమ గిరిజన నాయకుడు బిర్సా ముండా




కర్లపాలెం, మేజర్‌న్యూస్: భారతదేశం కోసం పోరాటం చేసిన గొప్ప వ్యక్తుల్లో ఒక వ్యక్తి శ్రీ బిర్సా అని కర్లపాలెం ఎంపీడీవో ఏ శ్రీనివాసరావు అన్నారు. శనివారం కర్లపాలెం స్థానిక ప్రాథమిక పాఠశాలలో బిర్సా జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇనకోల్లు పోలీసు రావు అధ్యక్షత వహించగా . ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంఈఓ మనోరంజని ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి విద్యార్థులకు ఆయన స్ఫూర్తిని అందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ గారు మాట్లాడుతూ భారతదేశం యొక్క స్వాతంత్ర్య ఉద్యమ నాయకుల్లో ఆయన ఒకరిని గొప్ప గిరిజన నాయకుడిని కొని ఆడారు. ఈ సందర్భంగా పోలీసు రావు మాట్లాడుతూ పాఠశాల విద్య ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించామని అన్నారు

# కోటగడ్డ సచివాలయంలో ప్రత్యేక క్యాంపు ఏర్పాటు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాల లబ్ధిలో భాగంగా ఇప్పటివరకు ఎన్ పి సి ఐ మ్యాపింగ్ లో భాగముగా ఇండియన్ పోస్టల్ బ్యాంక్ నందు ఖాతా ఉండి ఆధార్ మ్యాప్ కాకుండా ఉన్న వారికి కోటగడ్డ వీధి సచివాలయం నందు పోస్టల్ డిపార్ట్మెంట్ వారి సహకారంతో ప్రజలకు పోస్టల్ బ్యాంకు ఎకౌంటునకు ఆధార్ మ్యాప్ చేయడము మరియు 18 సంవత్సరాల వయసు దాటిన వారికి పోస్టల్ బ్యాంకు నందు కొత్త అకౌంటు ఓపెన్ చేసి యాక్టివేట్ చేయబడునని తెలియజేయడమైనది. అకౌంట్ ఓపెన్ చేసికొనుటకు గాను ఆధార్ కార్డు, పాన్ కార్డు లతో హాజరు కావలసినదిగా తెలియజేయడమైనది. మరియు సచివాలయ సిబ్బంది వారి ద్వారా ఇంకను లబ్ధిదారుల యొక్క బ్యాంక్ ఖాతానకు ఆధార్ కార్డు నెంబర్ లింక్ కాకుండా ఉన్న ఎడల వారు ఈ అవకాశాన్ని వినియోగించుకొని మీ బ్యాంకు ఖాతాకు ఆధార్ నెంబర్ లింక్ ను అప్డేట్ చేయించుకొనవలసిందిగా కోరడమైనది. ఎన్ పి సి ఐ మ్యాపింగ్ ద్వారా అప్డేట్ చేయించుకున్న ప్రజలకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వం వారి నుండి వచ్చే పథకాలకు మీ బ్యాంకు ఖాతా నెంబర్ నందు డైరెక్టుగా లబ్ధి చేకూరుటకు అవకాశం కలదని పట్టణ ప్రజలకు తెలియజేయడమైనది.

## యానాది కుటుంబాలకు దుప్పట్లు అందజేత



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం జాతీయ రహదారి పక్కన జామ్ జామ్ టీ స్టాల్ సమీపంలో ఉంటున్న యనాధుల కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేసిన హైదరాబాద్ వలి. ఈ సందర్భంగా హైదరాబాద్ వలి మాట్లాడుతూ చలి కాలంను దృష్టిలో పెట్టుకొని రగ్గులు పంపిణీ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పఠాన్ కరిముల్లా, ఆటో బాజి,సంజీవరెడ్డి, పఠాన్ ఎస్ కె ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ మీటర్ రీడర్ల సమస్యను పరిష్కరించాలి




మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: విద్యుత్ మీటర్ రీడర్లు తమ సమస్యను పరిష్కరించాలని శనివారం మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.సదరు ఎమ్మెల్యే స్పందిస్తూ మీటర్ రీడర్ల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తెలియజేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమానికి మీటర్ రీడర్ల జిల్లాఉపాధ్యక్షుడు బొప్పరాజు నారాయణ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టి సతీష్ కుమార్ బి మల్లయ్య డి సుబ్రహ్మణ్యం డివి రమేష్ ఎం చిరంజీవి వి నాగార్జున అంజిరెడ్డి మహమ్మద్ ఉమర్ నాని పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఎన్‌సిసి డే సంబరాలు



కంభం, మైజర్‌న్యూస్: కంభం నియమ, నిబద్ధతలకు నిలువెత్తు రూపమే నేషనల్ క్యాడెట్ కార్ప్స్ అని, ఎంఈఓ బి.మాల్యాద్రి అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 76వ ఎన్‌సిసి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో పలు రకాల మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కలిగించారు.ఎఎన్ఓ మహ్మద్ ఇక్బాల్ బాషా మాట్లాడుతూ ఎన్‌సిసి విద్యార్థుల క్రమశిక్షణ, కర్తవ్యదీక్ష,నిస్వార్థ సేవలే వారి ప్రత్యేకతను చాటుతాయని, సమాజంలో వారికి గౌరవాన్ని, గుర్తింపు ను ఇస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎన్సిసి క్యాడెట్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో ఆకుపాటి



పామూరు, మేజర్‌న్యూస్: మాలకొండ పుణ్యక్షేత్రంలో కొలువు తీరి ఉన్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహా స్వామిని టిడిపి యువ నాయ కులు ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ శని వారం దర్శించుకున్నారు. శివ కేశవులకు ఇష్టమైన కార్తీక మాసం సందర్భంగా ఆకుపాటి వెంకటేష్ కుటుంబ సభ్యులతో కలిసి దేవాలయంలో ప్రత్యేక పూజ లు నిర్వహించారు. దేవస్థానం నిర్వాకులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసి శాలువాలతో సత్కరించారు.

## చెప్పింది ఆచరణలో చూపిన నేత జగన్



మార్కాపురం, మేజర్‌న్యూస్: ఎన్నికలకు ముందు ప్రజలకు చేసిన హామీలను అధికారంలోకి వచ్చాక ఆచరణలో చేసి చూపించిన నేత వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అని వైసీపీ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ గౌస్ మోహియుద్దీన్ అన్నారు. ఐదేళ్ల పాలనలో మూడేళ్లు కరోనా కారణంగా రాష్ట్రంపై తీవ్ర ఆర్థిక మాంద్యంలోనున్న ఇచ్చిన హామీలే కాకుండా చేయని హామీలను కూడా అమలు చేసి చూపించారని ఆయన గుర్తుచేశారు. కానీ సూపర్ సిక్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఖజానా ఖాళీ తమ్ముడు ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఇలాంటి కూటమి సర్కార్ కు జగన్మోహన్ రెడ్డిని విమర్శించే అర్హత లేదన్నారు. సూపర్ సిక్స్ హామీలను అమలు చేసి ఆ తరువాత వైసీపీ పేరెత్తితే బాగుటుందని ఏపీలోని కూటమి సర్కార్ కు ఆయన సూచించారు. జగన్మోహన్ రెడ్డి ముందు ముఖం చెల్లని కూటమి నేతలు విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.

# వసతిగృహాల్లో మరిన్ని వసతులు



**మొదటి పేజీ తరువాయి** తీసుకువెళ్తున్నారని చెప్పారు. ప్రజల ఆరోగ్య దృష్ట్యా ప్రత్యేక డాక్టర్‌ను నియమించనున్నట్లు తెలిపారు. తాగునీరు, పాఠశాల ఆవరణలో లైట్లు, జంగిల్ క్లియరెన్స్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. పైలెట్ ప్రాజెక్టు కింద నాగులపాలెం గురుకుల పాఠశాలలో కూరగాయలు నిల్వ చేసేందుకు ఏసీ గది, సోలార్ ఏర్పాటు చేయడం జరిగిందని త్వరలో ఇక్కడ కూడా ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు.

ఇంటర్మీడియట్ వరకు ఉన్న సింగరకొండ గురుకుల పాఠశాలలో డిగ్రీ ఏర్పాటు చేసేందుకు అవసరమైన భవన నిర్మాణ విషయమై ఆలోచన చేస్తున్నట్లు వివరించారు. విద్యార్థినుల ముఖాముఖి కోసం వేచి ఉండేందుకు షెడ్డు నిర్మిస్తామని వెల్లడించారు. చలికాలం దృష్ట్యా విద్యార్థినులకు వేడి నీరు అందించేందుకు యుద్ధ ప్రాతిపదికన సోలార్ ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు.

## టీచరమ్మగా మారిన కలెక్టరమ్మ



**మొదటి పేజీ తరువాయి** తెలుసుకున్నారు. దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం చేయవద్దని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్.డి.ఓ లక్ష్మీ ప్రసన్న, ఈ.ఆర్.ఓ. వరకుమార్, ఎ.పి.డి.ఓ. సురేష్‌బాబు, తహసీల్దార్ ఆదిలక్ష్మి, ప్రధానోపాధ్యాయురాలు ప్రమోద, అధికారులు ఉన్నారు.

## ఎల్ఐసి ఎంప్లాయిస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు



పొదిలి,మేజర్ న్యూస్: మార్కాపురం ఎల్ఐసి ఎంప్లాయిస్ స్పోర్ట్స్ మరియు గేమ్స్ రిక్రి క్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో పొదిలి ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ డి చెన్నయ్య టాస్ వేసి శనివారం మ్యాచ్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నుంచి బయట పడటానికి ఇలాంటి రిక్రియేషన్ ఎంతైనా అవసరమన్నారు. దేశంలో 60 కోట్ల మంది ఆసక్తిగా క్రికెట్ మ్యాచ్ చూస్తున్నారని, ఎల్ఐసి బ్యాంక్ ఉద్యోగులు రెండు జట్లుగా ఏర్పడి ఆడటం అభినందనీయమన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ వ్యాయామము, క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలనే లక్ష్యంతో మ్యాచ్ నిర్వహించటం జరిగిందన్నారు. ముందుగా బ్యాటింగ్ చేసిన బ్యాంకు ఉద్యోగుల నిర్ణీత సమయానికి 15 ఓవర్లకు 111 పరుగులు చేశారు. కుమార్ 54 పరుగులతో రాణించారు. లక్ష సేద నకు ఎల్ఐసి జట్టు 15 ఓవర్లకు 99 పరుగులు చేసి 12 పరుగులు తేడాతో ఓటమి పాలయ్యారు.

ఈ కార్యక్రమంలో ఎల్ఐసి క్లబ్ రిక్రియేషన్ సెంటర్ కార్యదర్శి పెద్దిరెడ్డి, సంయుక్త కార్యదర్శి నాగేశ్వరావు, డెవలప్మెంట్ ఆఫీసరులు సుబ్రహ్మణ్యం, చిరంజీవి, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మహారాష్ట్రలో ఎన్డీఏ కూటమి విజయం పట్ల హర్షం

కనిగిరి, మేజర్‌న్యూస్:మహారాష్ట్రలో ఎన్డీఏ కూటమి విజయం సాధించడం పట్ల కనిగిరి పట్టణంలో ఎన్డీఏ కూటమి నాయకులు బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నరాల శ్రీనివాసులు రెడ్డి ,టీడీపీ టిడిపి టౌన్ అధ్యక్షుడు తమ్మనేని శ్రీనివాసరెడ్డి, మండల టీడీపి అధ్యక్షులు నంబుల వెంకటేశ్వర్లు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి తమ్మినేని వెంకటరెడ్డి,టీడీపీ టౌన్ బీసీ సెల్ అధ్యక్షుడు తిరుపాలు బిజెపి జిల్లా అధికార ప్రతినిధి వెంకట్, జిల్లా ఉపాధ్యక్షుడు ముక్కు వెంకటరెడ్డి,బిజెపి టౌన్ అధ్యక్షులు హరికృష్ణ , బిజెపి నాయకులు కోడూరు పెద్దిరెడ్డి, మస్తానయ్య, ఓలేటి రాధాకృష్ణమూర్తి, నవీన్, బాలాజీ, నారాయణరెడ్డి, గౌస్, వేణుగోపాలు ,చెన్నకేశవులు,అశోక్, మోహన్,మధు మరియు ఎన్డీయే కూటమి నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు:మున్సిపల్ చైర్మన్



కనిగిరి, మేజర్‌న్యూస్:మున్సిపాలిటీ పరిధిలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ తెలిపారు.శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 8,9 వార్డులలో విద్యుత్ శాఖ అధికారులతో కలిసి మున్సిపల్ చైర్మన్ పర్యటించారు. వార్డుల్లోని కొన్ని ప్రాంతాల్లో శిథిలావస్థకు చేరి,దెబ్బతిన్న విద్యుత్ స్తంభాల స్థానంలో నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసేందుకు గతంలో స్తంభాలను తరలించారు. అయితే కొన్నిచోట్ల స్థానికులు అభ్యంతరాలు తెలపడంతో పనులు ముందుకు సాగలేదు.ఈ నేపథ్యంలో విద్యుత్ శాఖ అధికారులతో అభ్యంతరాలు తెలిపిన స్థానికులతో మున్సిపల్ చైర్మన్ చర్చించి,ఎవరికి ఇబ్బందులు తలెత్తకుండా నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.8 వ వార్డులోని ప్రజలు త్రీఫేస్ విద్యుత్ అవసరమని కోరగా అధికారులు ప్రతిపాదనలు తయారుచేసి తగు చర్యలు తీసుకుంటామన్నారు.నూతన స్తంభాలు ఏర్పాటు పనులు పూర్తి చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు మున్సిపల్ చైర్మన్ సూచించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జాస్మిన్ షఫీ, చొప్పరపు మాధవి శివ, విద్యుత్ ఏఈ పవన్ కుమార్,ఎల్.ఎం. వై వెంకటయ్య, తిరుపతయ్య, కాజా మొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌సిసి విద్యార్థులు వేస్ట్ మేనేజ్మెంట్ పై అవగాహన ర్యాలీ




కొమరోలు, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎన్సిసి విద్యార్థులు శనివారం నాడు వేస్ట్ మేనేజ్మెంట్ పై పురవీధుల గుండా అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్సిసి ఆఫీసర్ పీఈటి విజయ్ మాట్లాడుతూ ఎన్సిసి డే ను పురస్కరించుకొని తమ ఎన్సిసి కమాండర్ మోహన్ లెఫ్టినెంట్ కమాండర్ సత్యనారాయణ ఆదేశాల మేరకు చేస్తున్న కార్యక్రమాలలో భాగంగా నేడు విద్యార్థులచే వేస్ట్ మేనేజ్మెంట్ పై అవగాహన ర్యాలీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే కాశయ్య మాట్లాడుతూ వేస్ట్ మేనేజ్మెంట్లో తడి, పొడి చెత్త, ప్లాస్టిక్ వస్తువులు, ఎలక్ట్రానిక్ వస్తువులు ఈ విధంగా వేరు వేరు చేసి వీటిని తిరిగి పునర్వినియోగానికి ఉపయోగించటం అలాగే సేంద్రియ ఎరువులకు ఉపయోగించటం, ఈ విధంగా వేస్ట్ మేనేజ్మెంట్ లో ఉన్న ఉపయోగాలను వాటికి సంబంధించిన విషయాలను వివరించడం జరిగింది. విద్యార్థి దశ నుంచి పర్యావరణం పరిశుభ్రత గురించి అవగాహన కల్పించి ఎన్సిసి విద్యార్థుల ద్వారా అవగాహన ర్యాలీలు ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అశ్విని కుమార్,విశ్వరూపం, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉలవపాడు పోలీసుస్టేషన్ సందర్శించిన జిల్లా యస్. పి.జి.కృష్ణకాంత్



ఉలవపాడు మేజర్ న్యూస్ ఉలవ పాడు పోలీస్ స్టేషన్ ను ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జి.కృష్ణ కాంత్ శనివారం సందర్శించారు. ఉలవపాడు స్టేషన్‌ల పరిధిలోని గ్రేవ్ కేసుల రికార్డులు, పోలీసు స్టేషన్స్ మ్యాప్, చార్ట్‌ను, స్టేషన్ పరిధిలో ఉన్న పరిస్థితులు, శిథిలావస్థలో ఉన్న వాహనాలను పరిశీలించి కోర్టు అనుమతితో వేలం వేయాలని ఆదేశాలు జారీ చేశారు.పోలీసు సిబ్బంది, అధికారుల సంక్షేమం, సమస్యలపై ఆరా తీశారు. ఎస్సీ,ఎస్టీ, పిఓసిఎస్‌ఓ, హత్య,లైంగిక, వరకట్న వేధింపుల కేసులపై పలు సూచనలు చేసి,అలసత్వం లేకుండా దర్యాప్తు వేగవంతం చేయాలని ఆదేశాలు ఇచ్చారు. నిందితులకు కోర్టులో కఠిన శిక్షలు పడాలని,హైవేపై రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాల న్నారు.ప్రత్యేక బృందాలతో కోల్పోయిన ప్రాపర్టీ రికవరీపై దృష్టి సారించాలని, నేరాల నియంత్రణకు రౌడీ షీటర్స్, పాత నేరస్తులపై నిఘా ఉంచి, వారికి తప్పక కౌన్సెలింగ్ ఇవ్వాలని,గ్రామాలను సందర్శించి సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని, స్కూల్స్, కళాశాలలో క్రైమ్ ఎగైనెస్ట్ ఉమెన్,సైబర్ నేరాలు,చట్టాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశాలు జారీ చేశారు. పోలీసు స్టేషన్ సిబ్బంది యొక్క యోగ క్షేమాలు అడిగి,ఏమైనా సమస్యలు ఉన్నాయా,వారి యొక్క గ్రీవెన్స్ ను అడిగి,విధుల పట్ల అలసత్వం వహించవద్దని,నిబద్ధత కలిగి విధులు నిర్వర్తించాలని తెలిపారు.యస్.పి.వెంట ఎస్.బి డి.ఎస్.పి శ్రీనివాస రావు,ఎస్ఐ కె అంకమ్మ,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## గ్రానైట్ లారీ తనిఖీ

మద్దిపాడు, మేజర్‌న్యూస్ : భూగర్భ గనుల శాఖ అధికారులు శుక్రవారం రాత్రి జిల్లా గనుల శాఖ అధికారి ఏడి రామచంద్ర, ఆధ్వర్యంలో అక్రమ గ్రానైట్ లారీలు తనిఖీల భాగములో విస్తృత తనిఖీలు చేపట్టారు. అక్రమ గ్రానైట్ చీమకుర్తి నుండి చెన్నై ఎక్స్పోర్ట్ చేస్తున్నారన్న సమాచారంతో నిఘా విభాగం అధికారులు ఎంతో చాకచక్యంగా వాహనాలను పట్టుకున్నారు. రాయల్టీ రవాణా పత్రాలు లేకుండా లేబులు తరలిస్తున్నట్లు సమాచారంతో పట్టుకొని 2 లక్షల 50 వేలు అపరాధ రుసుము విధించినట్లు తెలిపారు. ఎవరైనా అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని గనుల శాఖ అధికారి రాజశేఖర్ హెచ్చరించారు. కార్యక్రమంలోటెక్నికల్ విభాగం అధికారులు తిరుపతిరావు వై. కృష్ణారెడ్డి ఉన్నారు.

## అనుమానాస్పద మృతి, హత్య కేసుగా నమోదు

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఏడుగుండ్లపాడుగ్రామ సమీపంలో ఉన్న రెనాల్ట్ షోరూం వెనక భాగంలో జూన్ 23 వ తేదీన వ్యక్తి ఒకరు మృతి చెంది, కుళ్లి పోయిన దశలో కనిపించిన క్రమంలో సదరు మృతదేహం ట్రాన్స్ జెండర్ గా భావించి అనుమానాస్పద మృతిగా మద్దిపాడు పోలీసులు కేసు నమోదు చేశారు .ఈ క్రమంలో శుక్రవారం రాత్రి ఫోరెన్సిక్ నివేదిక ప్రకారం ఆ మృతదేహం మహిళది అని హత్య గావించబడినట్లు ఆనవాళ్లు ఉన్నట్లుగా నివేదికలు వెల్లడి కావడంతో మద్దిపాడు పోలీసులు అనుమానాస్పద మృతి కేసుని హత్య కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

కనిగిరి, మేజర్‌న్యూస్:సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఎస్సై టి శ్రీరామ్ అన్నారు .స్థానిక ఎమ్ ఎన్ ఎమ్ జూనియర్ కళాశాలలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు తమ భవిష్యత్ ను విద్యాభ్యాసం ద్వారా కలలను సాకారం చేసుకోవాలన్నారు .మత్తు పదార్థాలకు సైబర్ మోసాలకు అలవాటు పడి భవిష్యత్ ను నాశనం చేసుకోవద్దని సూచించారు.ద్విచక్ర వాహనాలపై వెళ్లే సమయంలో హెల్మెంట్ ధరించడం తోపాటు అతివేగంగా ప్రయాణించరాదని తెలియజేసారు.కార్యక్రమంలో విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు .



## పొడవాటి జుట్టులో పేటేరు బాలిక ప్రపంచ రికార్డ్



రేపల్లె, మేజర్‌న్యూస్: బాలికలు అన్ని రంగాలలో ముందుండి ప్రపంచాన్ని పరిపాలించే విధంగా ఎదగాలని రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ కోరారు. శనివారం రేపల్లె మండలం పేటేరు గ్రామానికి చెందిన బొల్లి శెట్టి హరీష్ కుమార్ హేమశ్రీ దంపతుల కుమార్తె బొల్లి శెట్టి గగన దీపిక ఇన్ జీనియస్ చార్మ్ ప్రపంచ అవార్డ్ కు ఎంపిక అవడంతో బాలికను మంత్రి అనగాని సత్య ప్రసాద్ ప్రత్యేకంగా అభినందించారు.

## జడ్పీ సర్వసభ్య సమావేశంలో తెన్నేటి



బాపట్ల, మేజర్‌న్యూస్: గుంటూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగిన ఉమ్మడి గుంటూరు జిల్లా సర్వ సభ్య సమావేశంలో కేంద్ర మంత్రివర్యులు పెమ్మసాని చంద్రశేఖర్ తో కలిసి పాల్గొన్న లోక్ సభ ప్యానెల్ స్పీకర్ బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్. ఈ సమావేశంలో జడ్పీ చైర్మన్ హెని క్రిస్టి నా ,స్థానిక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, గుంటూరు కలె క్టర్ బాపట్ల, పల్నాడు జేసీ లు, ఉమ్మడి గుం టూరు జిల్లా పరిధిలోని అన్ని శాఖల అధికారులు పాల్గొని ఆయా శాఖల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్ర మాలు గురుంచి చర్చించారు.అదేవిధంగా అజెండాలో పొందు పరిచిన అంశాలపై చర్చించి వాటిని ఆమోదించారు.

## ఘనంగా శ్రీ అయ్యప్ప పడిపూజ మహోత్సవం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం శృంగారపురం తలింఖానా సెంటర్ ఆంజనేయ స్వామి గుడి వద్ద కంచి సుభాష్ కళ్యాణ్ ప్రోత్సాహంతో అయ్యప్ప భక్త బృందం ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్ప పడిపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి బాపట్ల పరిసర ప్రాంతాల నుండి వేలాదిగా అయ్యప్ప స్వాములు, శివ స్వాములు, భవానీలు పాల్గొని భక్తి గీతాలతో భజనలు చేస్తూ అంగరంగ వైభవంగా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు గురుస్వామి కటికం సుబ్బారావు స్వామి, మోహన్ రావు స్వామి, గాలి భాస్కర్ రావు స్వామి తదితరులు అనంతరం స్వాములకు బిక్ష కార్యక్రమం నిర్వహించారు. శృంగార పురం ప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలి: జడ్జి

దర్శి, మేజర్‌న్యూస్: ప్రజలు సమస్యలు తో గొడవలు పడి కేసు లు పెట్టుకుంటూ న్నారని ఆ సమస్య ల ను పరిష్కరించాలని జడ్జ్ శివ శంకర్ రెడ్డి కోరారు. జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ కోసం శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జ్ మాట్లాడుతూ రాజీ మార్గమే రాజ మార్గం అన్నారు. ఇరు వర్గీయుల తో మాట్లాడి రాజీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో సి. ఐ రామారావు,ఎస్. ఐ లు మల్లిఖార్జున్, నాగరాజు,ఏ. పి. పి ఆదినారాయణ, న్యాయ వాదులు పరిటాల సురేష్, సుబ్బారెడ్డి,మంజుల తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులు అందించిన ఎమ్మెల్యే



బాపట్ల,మేజర్‌న్యూస్: అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిది అండగా నిలుస్తుందని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. బాపట్ల నియోజకవర్గంలో సీఎం సహాయనిది చెక్కులు అందుకున్న వారు వివరాలు ఇలా ఉన్నాయి. బాపట్ల మండలం అడవి గ్రామానికి చెందిన చింతకాయల మంగకి 300819/- రూపాయలు, బాపట్ల మండలం ముత్తాయపాలెం గ్రామానికి చెందిన చింతా శ్రీనివాసరావు కి 214392/- రూపాయలు, బాపట్ల మండలం మూలపాలెం గ్రామానికి చెందిన బడుగు మహేంద్ర కి 180831/- రూపాలు, బాపట్ల మండలం ఈస్ట్ బాపట్ల గ్రామానికి చెందిన పోతూరి రాజ్యలక్ష్మి కి 158790/- రూపాయలు, బాపట్ల మండలం చెరువు జమ్ములపాలెం గ్రామానికి చెందిన కొమ్మినేని ప్రమీల కి 158000/- రూపాయలు బాపట్ల మండలం చెరువు జమ్ములపాలెం గ్రామానికి చెందిన మెట్ల సుబ్బారావు కి 95537/- రూపాయలు బాపట్ల మండలం కంకటపాలెం గ్రామానికి చెందిన నక్కల శివాజీ కి 92892/- రూపాయలు, బాపట్ల మండలం అడవి గ్రామానికి చెందిన గొసల వీరయ్య కి 65290/- రూపాయలు. బాపట్ల మండలం ముత్తాయపాలెం గ్రామానికి చెందిన నక్కల శివకృష్ణ కి 51310/- బాపట్ల పట్టణం బేతని కాలనీకి చెందిన చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలలో కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని మెరుగైన వైద్య నిమిత్తం వివిధ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందిన బాధితులకు వారు చెల్లించిన నగదు రసీదులను ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే విచారించిన అనంతరం క్షతగాత్రులకు ముఖ్యమంత్రి సహాయ నిధిని కూటమి ప్రభుత్వం అందిస్తుంది అన్నారు.

# పేద ప్రజల ఆరోగ్య సంజీవని సీఎం సహాయనిధి



అమృతలూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగకారిగా ఉందని ఎంతోమంది పేద ప్రజల వైద్య అవసరాలను తీర్చేందుకు ఆసరా అవుతుందని వేమూరు నియోజకవర్గ శాసనసభ్యులు మాజీ మంత్రి నక్కా ఆనందబాబు పేర్కొన్నారు. అమృతలూరు మండలం బోడపాడు గ్రామానికి చెందిన దావులూరి భవాని అనారోగ్య సమస్యలతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స తీసుకున్నారు. చికిత్స కోసం కావల సిన సొమ్ము చెల్లించే స్థాయి భవాని కుటుంబానికి లేకపోయింది.దీంతో విషయం తెలుసుకున్న వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు తమ రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎంఆర్ఎఫ్ కార్యాలయానికి వివరాలను పంపడం జరిగింది.తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కు రూపంలో రూ.44వేల 319లు మంజూరు చేసి ఉన్నారు. మంజూరు అయిన మొత్తాన్ని దావులూరి భవాని కుటుంబ సభ్యులకు చెక్కు రూపంలో అందజేయడం జరిగింది.ఈ మేరకు గుంటూరులోని ఆనందబాబు క్యాంపు కార్యాలయంలో చెక్కును అందిం చారు. అదేవిధంగా అమృత లూరు మండలం యలవర్రు గ్రామానికి చెందిన మల్లంపాటి వేంకటేశ్వర్‌రావుకు కూడా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి విడుదలైన రూ.30వేల290లు చెక్కు అందజేయడం జరిగింది.

## ఎమ్మెల్యే కందులకు కృతజ్ఞతలు తెలిపిన నాయకులు



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ అంచనాల కమిటీ సభ్యులుగా నియమితులైన మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి కి మండల టిడిపి కన్వీనర్ మోరబోయినబాబురావు, పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేసి,ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో మాజీ మండల కన్వీనర్లు చప్పిడి రామలింగయ్య, వరికూటి వెంకటరామిరెడ్డి,తాతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి,కె.నరసింహ రావు, గొట్లగట్టు సర్పంచ్ పెరికే సుఖదేవ్, నాయకులు జవాజి భాషాపతి నాయుడు, ఎం కాటమరాజు, కిలారి బొంత య్య, వల్లూరి బ్రహ్మ య్య, అంకాల రోశయ్య, పరిటాల సుబ్బయ్య, ఏంపాటి శ్రీకాంత్ రెడ్డి, వెలుగొండ ఆలయ మాజీ చైర్మన్ కుందూరు కాశిరెడ్డి తదితరులు తెలిపారు. పదవి ఇచ్చిన సీఎం నారా చంద్రబాబు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ మంత్రి నారా లోకేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## అభివృద్ధి పక్షం నిలిచిన మహారాష్ట్ర ప్రజలు: డాక్టర్ ఏలూరి



మార్కాపురం, మేజర్‌న్యూస్: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధించడం పట్ల ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడిన ఆయన ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. మహారాష్ట్ర ప్రజలు అభివృద్ధిని గెలిపించుకున్నారని అన్నారు.. ప్రధాని నరేంద్ర మోదీ అభివృద్ధి నినాదాన్ని ప్రజలు అర్థం చేసుకొని ఆ దిశగా అధికారం కట్టబెట్టారన్నారు. కాంగ్రెస్ చేసిన దుష్ప్రచారాన్ని ప్రజలు ఎవ్వరు నమ్మకపోవడం హర్షించదగ్గ విషయం అని చెప్పారు. ఇకనైనా కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బిజెపి ప్రభుత్వం మీద అనవసర విమర్శలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. కాగా మహారాష్ట్రలో భారీ విజయం సాధించిన సందర్భం ఒగా ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండే, ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫఢ్న వీస్, జాతీయ ఇన్చార్జి మరియు కేంద్ర మంత్రి ఉపేంద్ర యాదవ్ తది తరు లకు డాక్టర్ ఏలూరి అభినందనలు తెలిపారు. అలాగే బీజేపీ జాతీయ కార్యదర్శి, రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎన్నికల ఇన్చార్జులు, ఏపీ బీజేపీ ఉపాధ్య క్షులు విష్ణువర్ధన్ రెడ్డి, మాధవ్ తదితరులకు అభినం దనలు తెలియజేస్తున్నట్లు ఏలూరి వెల్లడించారు.

## అజ్ఞానంతో విమర్శలు చేయడం మాజీకే చెల్లుతుంది: ఎమ్మెల్యే

బాపట్ల, మేజర్‌న్యూస్: జీరో బడ్జెట్ సమావేశాల్లో బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యుడు వేగేశన నరేంద్ర వర్మ తన మొదటి ప్రసంగంలో లేవనెత్తిన సమస్యను మాజీ శాసన సభ్యులు కొన రఘుపతి పత్రిక సమావేశం ఏర్పాటు చేసి విమర్శించిన విధానాన్ని ఖండిస్తూ బాపట్ల తెలుగు దేశం పార్టీ కార్యాలయం నందు నరేంద్ర వర్మ పత్రిక సమావేశం ఏర్పాటు చేసి ప్రతి విమర్శతో ఒక్క సారిగా బాపట్లలో రాజకీయ వేడి రాజుకుంది. తెలిసి తెలవని మాటలతో నవ్వుతూ చెప్పిన మాటలను ప్రజలు నమ్ముతారనే భావనతో ఎమ్మెల్యే కొన రఘుపతి ఉన్నారని తెలివి తనకే సొంతం అంటూ ఎప్పటినుంచో బాపట్ల పరిసర ప్రాంతాలలో వ్యాపారాలు చేసుకుంటూ యాక్వరీస్ నడుపుకుంటూ ఎంతోమంది బ్రతుకుతున్నారని గ్రీన్ జోన్లో వాటర్ ట్రీట్మెంట్ ద్వారా ఎన్విరాన్మెంటల్ ధ్రువీకరణ పత్రాలతో చేస్తున్న వ్యాపారాలపై విమర్శలు అజ్ఞానానికి నిదర్శనం అన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిటి వరం



రేపల్లె, మేజర్‌న్యూస్: సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేదలకు ఎంతో మేలు జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సి.ఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బాధితులకు అందచేశారు. చెరుకుపల్లి మండలం తూర్పు పాలెం గ్రామానికి చెందిన పి యానాదిరావు దంపతుల పసిపిల్ల పి.దుర్గ దీక్షిత్ కు ఆరోగ్య సమస్య తలెత్తడంతో వైద్య ఖర్చుల నిమిత్తం తమ స్తోమత చాలదని రాష్ట్ర మంత్రి అనగాని దృష్టికి తీసుకురాగానే వెంటనే స్పందించిన మంత్రి ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి నుండి 14 లక్షల రూపాయలు మంజూరు చేయించారు. ఆ నిధులకు సంబంధించిన ఎల్ఓసి పత్రాని మంత్రి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

## ఎమ్మెల్యే ముత్తుములకు శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ నాయకులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులుగా నియమితులైన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ని గిద్దలూరు పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మర్యాద పూర్వకంగా కలిసి పూలమాల శాలువా వేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియచేశారు.

## దుత్తా బాల ఈశ్వరయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే



గిద్దలూరు మేజర్ న్యూస్ గిద్దలూరు పట్టణంలోని 1వ వార్డులో ఇటీవల కాలంలో అనారోగ్యంతో బాధపడుతూ వారి నివాసంలో విశ్రాంతి తీసుకొనుచున్న కాపు నాయకులు దుత్తా బాల ఈశ్వరయ్య గారిని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని గురించి అడిగి తెలుసుకున్నారు. వారితో పాటు పట్టణ టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## ఉమ్మడి పార్టీ జెండాలు ఆవిష్కరణ



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం గోపాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ జెండా దిమ్మెల ఆవిష్కరణ కార్యక్రమం లో పాల్గొని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు అనంతరం జనసేన పార్టీ జెండాను నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ముక్కామల సాంబశివరావు, ఇనగంటి గాంధీ, కె.సంసోన్, మహేంద్ర, వరదానం, ఆశీర్వాదం, వెంకటేశ్వర్లు, భూషణం, సంధ్యారాణి, వీరాస్వామి, టీడీపీ, జనసేన, బీజేపీ, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పేదలకు ఆరోగ్యవరం సీఎం రిలీఫ్ ఫండ్: ఎమ్మెల్యే ఏలూరి



పర్చూరు, మేజర్‌న్యూస్: పేదలకు ఆరోగ్యప్రదాయని సీఎంఆర్ అని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. శనివారం ఏలూరి క్యాంప్ కార్యాలయంలో వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతూ చికిత్స పొందిన వారికి ఎమ్మెల్యే ఏలూరి రిఫరెన్స్ ద్వారా సీఎంఆర్ఎఫ్ కింద వచ్చిన చెక్కులను ఎమ్మెల్యే ఏలూరి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం కొంత ఆర్థిక భరోసా అందించి అండగా ఉంటుందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 37 మందికి 37 మందికి రూ.30,67998 లక్షల చెక్కులను ఎమ్మెల్యే ఏలూరి అందజేశారు.

**వివరాలు ఇలా...** తాటివారిపాలెంకి చెందిన తాటి ఆంజనేయులు 200369, వంకాయలపాడు కి చెందిన వంకాయలపాటి అశ్విని,75000 ఇంకొల్లుకి చెందిన తిరుమల రాజు శ్రీనివాస రాజు 162202, గోణసపూడికి చెందిన పెడవల్లి సుబ్బారావు 37000, వంకాయలపాడుకి చెందిన బేతపూడి మరియమ్మ 130300, భీమవరంకి చెందిన బిక్కి నిర్మల 15000, అడుసుమల్లికి చెందిన కాకాని సుబ్బారావు 79258, చింతగుంపల్లికి చెందిన యార్లగడ్డ రామ్మోహన్రావు 74424, పావులూరికి చెందిన పొట్లూరి వీరాంజనేయులు 105255, దగ్గుబాడుకి చెందిన కొనకంచి హనుమంతరావు 40000, దగ్గుబాడు కి చెందిన పేర్ని రమాదేవి 20000, దేవరపల్లికి చెందిన పాలతోటి గ్రేసమ్మ 131988, తాటిపర్తివారికిపాలెంకి చెందిన చెక్క సువార్తమ్మ 36500, దుద్దుకూరు కి చెందిన సురేష్ బాబు 145029, ఇంకొల్లు కి చెందిన షేక్ అమీర్ భాష 45000, నాగండ్లకి చెందిన సోమేపల్లి రంగారావు 47865, ద్రోణాలకు చెందిన సంగవరపు సుస్మిత శ్రీ 30000, దేవరపల్లికి చెందిన కుంభ తేజ నాగశ్రీ 60686, వంకాయలపాడుకి చెందిన గద్దల హర్షిత్ కుమార్ 45000, అనంతవరం కి చెందిన నిమ్మల శివకుమారి 50000, బోడవాడ కి చెందిన నాగేశ్వరరావు 57340, కొడవలివారి పాలెంకి చెందిన కాకి రత్నకుమారి 43819, మార్టూరుకి చెందిన పోతుగుంటి నారాయణ 144590, తాటివారిపాలెంకి చెందిన కారి ప్రభావతి 108600, వలపర్ల కి చెందిన: జొన్నాదుల నరసింహారావు 25000, పర్చూరుకి చెందిన ముల్లపూడి శ్రీనివాసరావు 35000, మార్టూరుకి చెందిన జంపాని శివ కృష్ణంరాజు 45786, ఇంకొల్లు కి చెందిన గుంజి వెంకటేశ్వరరావు 120701, నాగండ్లకి చెందిన గర్నెపూడి లక్ష్మి 23920, పర్చూరు కి చెందిన గనిమిశెట్టి పెద్దబాబు 40010,గోనాసపూడికి చెందిన నార్నె ఆంజనేయులు 137355, నక్కలపాలెం కి చెందిన బోడెంపూడి ప్రదీప్ 35000 అలాగే నలుగురికి లెటర్ ఆఫ్ క్రెడిట్ కింద అమౌంట్ 5,17, 200 లను ఎమ్మెల్యే ఏలూరి అందజేశారు.

# నేడు నారాయణస్వామి కార్తీకమాస మహాపుష్పయాగం



సిఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీమిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం నందు నేడు అనగా ఆదివారం స్వామివారికి కార్తీకమాసం సందర్భంగా మహాపుష్ప యాగం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు దేవస్థానం కార్య నిర్వాహణాధికారి గిరిరాజు నరసింహ బాబు, చైర్మన్ కె.చినఆదినారాయణ తెలిపారు. కావున భక్తులు అధికసంఖ్యలో పాల్గొని మహాపుష్పయాగం కార్యక్రమం విజయవంతం చేయాలని ఇఓ గిరిరాజు నరసింహబాబు కోరారు.

# విజయవాడ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు మేజర్‌న్యూస్ : విజయవాడలోని ఇంద్రకీలాద్రి పై కొలువైన శ్రీ కనకదుర్గ అమ్మవారిని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో వేద పండితులు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని వారి ఆశీర్వచనాలు తీసుకున్నారు.

# బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసిన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి

గిద్దలూరు మేజర్ న్యూస్ గిద్దలూరు పి. ఆర్. కాలనీలో గల ఏపీ సాంఘిక సంక్షేమ శాఖ పరిధిలోని కళాశాల బాలుర వసతి గృహమును గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ. ఓంకార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలోని ప్రతి అంశం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తపరిచారు. తీవ్రంగా ఉన్న అపరిశుభ్రత పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. కుక్కలు కూడా అక్కడే ఉండటంతో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాల పట్ల మనోవేదన వ్యక్తపరిచారు. విద్యార్థులకు మంచి ఆహారం, మంచి త్రాగునీరు, మంచి గాలి, వెలుతురు అందినప్పుడే వారు ఆరోగ్యముతో జీవించగలరన్నారు. టాయిలెట్స్



నిర్వహణ మరియు స్నానాలు చేసే ప్రదేశం అపరిశుభ్రతతో ఉండటంతో అక్కడ ఉన్న కుక్ ను ప్రశ్నించారు. వంటకై ఉంచిన కూరగాయల ప్రదేశంలో, బియ్యం ఉంచిన ప్రదేశంలో మొత్తం ఎలుకలు తిరుగుతూ తీవ్ర నష్టం కలిగించిన, కుక్ పట్టించుకోకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేసి, పిల్లలకు అనారోగ్యములు కలిగితే బాధ్యత ఎవరు తీసుకుంటారు అని ప్రశ్నించారు. హాస్టల్లో పిల్లలు నివసించే గదుల గోడలు మొత్తం నీరు ఇంకిపోయి ఉన్నాయని కరెంట్ షాక్ కొట్టే ప్రమాదం ఉందన్నారు .హాస్టల్ మొత్తం పరిశుభ్రంగా ఉంచేందుకు తక్షణ చర్యలు చేపట్టవలసినదిగా ఆదేశించారు. విద్యార్థులను క్రమశిక్షణతో చదువుకొని ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారములతో ఉన్నత స్థితికి చేరుకోవాలని దిశా నిర్దేశం చేశారు.

# నందనవనంలో పల్లె పండుగ పనులు ప్రారంభం



జరుగుమల్లి మేజర్‌న్యూస్: పల్లె పండుగ పనులు మండల పరిధిలోని నందనవనం గ్రామంలో ప్రారంభించినట్లు పంచాయతీరాజ్ జేఈ శేషగిరిరావు తెలిపారు నందనవనం ఎస్సీ కాలనీలో రామాలయం వీధిలో సిమెంట్ రోడ్లు కోసం పల్లె పండుగ పనులు ప్రారంభం ఇచ్చినట్లు జై ఈ శనివారం పనులను పరిశీలించారు ప్రతి పని ప్రదేశంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ తప్పనిసరిగా ఉండాలని ఆయన సందర్భంగా తెలిపారు డిసెంబర్ నాటికి ఈపనులు పూర్తిచేయాలని జేఈ కాంట్రాక్టర్లు సూచించారు.

# బెల్ట్‌షాపులకు ఓనర్లే బాధ్యులు: డిఎస్పీ హెచ్చరిక

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహిస్తే మండలంలోని లైసెన్స్ పొందిన బ్రాంది షాపుల ఓనర్లదే భాధ్యత వహించవలసి వస్తుందని ఒంగోలుసబ్ డివిజన్ పోలీస్ అధికారి రాయపాటి శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ యన్. శ్రీకాంత్ బాబు అధ్వర్యంలో ఒంగోలు రూరల్ సర్కిల్ పరిధిలోని సంతనూతలపాడు మద్దిపాడు నాగులుప్పలపాడు మండలాల్లోని వైన్ షాప్ ఓనర్స్‌తో సమావేశాన్ని ఒంగోలు రూరల్ కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. ఈ సమావేశంలో బెల్ట్ షాపులు, ఎమ్ ఆర్పి రేట్లకు మించి మద్యం అమ్మకం మీద, టైమింగ్స్ ఓపెన్ డ్రింకింగ్ తదితర అంశముల మీద వివరించారు. బెల్ట్ షాపులు ఉంటే దానికి సంబంధిత వైన్ షాపు ఓనర్లని బాద్యులను చేస్తూ కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అదేవిధంగా ప్రతి వైన్ షాపులో సిసి కెమెరాలు అమర్చాలన్నారు

ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ లీలా, సుకన్య, సబ్ ఇన్ స్పెక్టర్లు శ్రీకాంత్, అజయ్ బాబు, ఏఎస్ఐలు వెంకటలక్ష్మి, రమేష్, వైన్ షాప్ యజమానులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో విద్యతో పాటు పరిశుభ్రతకు ఉపాధ్యాయులు కృషి చేయాలి: కలెక్టర్



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: విద్యార్థిని విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు పెంపుతో పాటు పాఠశాలలు పరిశుభ్రత, పరిరక్షణకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఉపాధ్యాయులను ఆదేశించారు. సంతనూతలపాడు హైస్కూల్లో శనివారం సాయంత్రం బిఎల్ఓ ల ఎన్నికల స్పెషల్ క్యాంపును కలెక్టర్ పరిశీలించి అనంతరం స్కూల్లో జరుగుతున్న మూడు, ఐదు, తరగతిల విద్యార్థులతో విద్యా భివృద్ధిపై కలెక్టర్ సమీక్షించారు. ప్రత్యేకంగా విద్యార్థులతో కలెక్టర్ విద్యాభివృద్ధి పై సమీక్షించారు కలెక్టర్ క్లాస్ రూమ్‌లో బోర్డు బై హెచ్చువేతలు తదితర వాటిని రాసి వాటిని పరిష్కరించాలని విద్యార్థులకు తెలియజేశారు. ఇంగ్లీషు గణితం విజ్ఞానంలో పిల్లల ఎదు గుదలపై కలెక్టర్ ప్రశ్నించారు. కలెక్టర్ స్వయంగా ఉపాధ్యాయుడు లా విద్యార్థులకు పాఠం చెప్పారు. పాఠశాల రూముల్లో పారిశుద్ధ్యం, పరిశుభ్రత సరిగా లేదని కలెక్టర్ హెచ్ఎం ప్రమోదను ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్టీవో లక్ష్మీ ప్రసన్న, సంతనూతలపాడు నియోజకవర్గ ఎన్నికల ఈ ఆర్ ఓ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్ వర కుమార్, ఎంపీడీవో డి.సురేష్ బాబు, హెచ్ఎం ఎం.ప్రమోదా, తాహసిల్దార్ ఆదిలక్ష్మి, ఎలక్షన్ డీటీలు అరుణ, సలోమిలు, ఎలక్షన్ ఆపరేటర్లు అనిల్, ఆర్ ఐ రామ్ తేజ, వీఆర్వోలు వెంకటస్వామి శ్రీనివాసరావు ఉపాధ్యాయులు బిఎలొవోలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వైభవంగా బిఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల వైభవ్ 2024



కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని మాచవరం లో ఉన్న బి.ఆర్ ఆక్స్‌ఫర్డ్ ఐఐటి & మెడికల్ అకాడమీ, జూనియర్ కాలేజ్ ఎంసెట్ క్యాంపస్ నందు శనివారం కాలేజ్ ఫెస్టివల్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా కందుకూరు డి.ఎస్.పి సుబ్రహ్మణ్యం పాల్గొని విద్యార్థినీ, విద్యార్థులకు వారి విలువైన సలహాలు సూచనలు తెలియజేశారు. విద్యార్థినీ, విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. అలాగే ఈ కార్యక్రమంలో ప్రముఖ టీవీషో జబర్దస్త్‌లో పేరు ప్రఖ్యాతలు పొందిన గడ్డం నవీన్, వినోద్ లు పాల్గొని వారి స్క్రిప్టులతో అలరించారు.ఈ సందర్భంగా బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ, మానసిక ఉల్లాసం ఎంతో అవసరమని దానికి తగ్గట్టుగా ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల యాజమాన్యం ఎప్పుడూ కృషి చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటే శ్వర్లు, డైరెక్టర్స్ జి.బాలభాస్కరరావు, బి.నరేంద్ర బాబు,డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు, ఇంటర్ కాలేజ్ ప్రిన్సిపాల్ షావుల్ హమీద్, ఇర్ఫాన్, కనిగిరి కాలేజ్ బ్రాంచ్ డైరెక్టర్ రాంబాబు, కనిగిరి స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్,కందుకూరు స్కూల్ బ్రాంచ్ డీన్ రామారావు, ప్రిన్సిపాల్స్ నజీర్, మల్లికార్జున, తదితర పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, డిగ్రీ కాలేజీ ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.



## సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండల సమీప గ్రామమైన చినపులివర్రు నందలి సమరసత సేవా ఫౌండేషన్ హిళా విభాగం ఆధ్వర్యంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని రామాలయం వద్ద వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సత్సంగంలో జిల్లా పరియోజన ప్రముఖ్ పడమట వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కార్తీక మాసంలో నెల రోజులు వన సంరక్షణ కార్యక్రమం అంటే మొక్కలు నాటడం మంచి చెట్లను పెంచి కలుపు మొక్కలు తొలగించి రక్షించటం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో సమరసత సేవా ఫౌండేషన్ బాపట్ల జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు మహిళా కన్వీనర్లు మండల పురాజకుమారి,సవరాల మాధవి,కూచిబట్ల లక్ష్మి గాయత్రి, మల్లేశ్వరి,సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా 99వ జయంతి వేడుకలు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి 99 వ జన్మదినోత్సవం సందర్భముగా భట్టిప్రోలు భజన మండలి ఆధ్వర్యం లో శనివారం ఉదయం 5 గంటలకు ఓంకారము, సుప్రభాతం,నగర సంకేర్తన నిర్వహించడం జరిగింది.10 గంటలకు స్వామి వారికి అష్టోత్తర పూజలు,భజన,తదనంతరం భట్టిప్రోలు,అద్దేపల్లి బాల వికాస్ విద్యార్థుల చేత సాంస్కృతిక కార్యక్రమాలు,స్తోత్రాలు,అష్టకాలు, బాలికలచే కోలాటాలు, బాలురచే బాలవికాస్ యొక్క విశిష్టత నాటిక, బాల బాలికలకు నృత్యాలు వీనుల విందుగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో భజన మండలి కన్వీనర్ మానేపల్లి సుబ్బారావు,మానేపల్లి సాయి గణేష్ కుమార్, తూనుగుంట్ల శ్రీధర్, దివి శివరామ కృష్ణ, బి.రాజారావు గుప్త బాల వికాస్ గురువులు మానేపల్లి శశికళ, టి.నాగమణి,ఎం.నళిని,బి.సువర్ణ కుమారి,బి.ధనలక్ష్మి,టి రోజా రాణి, టి.మాధవి,ఎం.లక్ష్మి,బాల వికాస్ విద్యార్థులు తల్లితండ్రులు పాల్గొన్నారు.

## శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో యారవ శ్రీను



పామూరు, మేజర్‌న్యూస్ : ఎత్తైన కొండలు, జలజల పారే జలపాతాలు, దట్టమైన అడవి సముద్ర మట్టానికి 300 అడుగుల ఎత్తైన నల్లమల అడవులు, శేషాచలం అడవులు కలిసిపోయే ప్రాంతంలోని పెంచలకోనలో వెలసి ఉన్న శ్రీ పెనుశిల లక్ష్మి నరసింహ స్వామిని తెలుగుదేశం పార్టీ యువ నాయకులు యారవ శ్రీనివాసులు దర్శించుకున్నారు. కార్తీక మాసం నాలుగవ శనివారం సందర్భంగా అయ్యప్ప మాలలో స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యారవ శ్రీనువాసులు మిత్ర బృందం పాల్గొన్నారు.

## చర్చిలకు స్టార్ పేపర్స్ బహుకరణ

దొనకొండ మేజర్ న్యూస్ః- క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని చర్చిలో ముస్తాబుకు ఉపయోగించే స్టార్ పేపర్స్ డెకరేషన్ మెటీరియల్ తన సొంత నిధులతో ఎర్రబాలెం గ్రామానికి చెందిన రేషన్ డీలర్ మోడీ ఆంజనేయులుతన సొంత నిధులతో అందజేశారు ఈ కార్యక్రమంలో దొనకొండ మండల ఎస్సీ సెల్ అధ్యక్షు లు పోతిపోగు చెన్నయ్య కొమ్మ తొట్టి సుబ్బయ్య మోడీ ఆంజనేయులు తోహిద్ బాబు మల్లి అల్లంపల్లి పిచ్చ య్య పరుచూరి రామలింగయ్య తదితరులు పాల్గొన్నారు

## ప్రకృతి వ్యవసాయ క్షేత్ర సందర్శనం : డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్




పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ సిబ్బందిబాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండలంలోని అల్లూరు గ్రామంలో ప్రకృతి వ్యవసాయం క్షేత్ర సందర్శనంశనివారం సిబ్బంది సందర్శించారు. కేతోరా ,జయశ్రీ, పుష్పకాంతం ప్రకృతి వ్యవసాయ విధానంలో సాగు చేయుచున్న ఏ.టీ.ఎం, ఏ-గ్రేట్ మోడల్స్ ను పరిశీలిస్తున్నారు. పంటల వైవిధ్యంతో కూడిన పలు పంటల సాగును, ఏ.టీ.ఎం విధానం ద్వారా 20 సెంట్లు విస్తీర్ణంలో పలు రకాల పంటలను సాగుచేసి ప్రతి నెల10 వేల రూపాయలు చొప్పున రైతు ఆదాయం పొందుతున్న విధానంను గురించి తెలియజేశారు.విత్తన గుళికలు, ఘన జీవామృతం, ద్రవ జీవామృతం ను సిబ్బం దిచే తయారు చేయించి, వీటీ తయారీ పైపూర్తి స్థాయి శిక్షణ నిరూపించారు. డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ వి.వాణిశ్రీ మాట్లాడు తూ ప్రకృతి వ్యవసాయ విభాగంలో పనిచేయుచున్న క్యాడర్ అందరికీ ఐదు రోజులపాటు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని,అందులో భాగంగా ఈనెల 20 వ తేదీన నుండి 24 వరకు వేమూరు, కొల్లూరు, భట్టిప్రోలు,చుండూరు, అమర్తలూరు, చెరుకుపల్లి,నగరం, రేపల్లె, నిజాంపట్నం మండలాలలో బాధ్యతలు నిర్వహి స్తున్న 88 మంది సిబ్బందికి లోటస్పాండ్ రిసార్ట్స్ ముత్తాయపాలెం నందు శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. అడిషనల్ డిపిఎం మోహన్, ఎన్ఏఎఫ్ లు, ఎంమ్ టిలు, యూనిట్ ఇన్చార్జిలు, ఐసిఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం బెల్టుషాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు: పి.గీతిక



బాపట్ల, మేజర్‌న్యూస్: బెల్టు షాపులు నిర్వహించే వారిపై కేసులు నమోదు చేసి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు బాపట్ల ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ గీతిక. వివరాలు ఇలా ఉన్నాయి అసిస్టెంట్ కమీషనర్ ప్రొహిబిషన్, ఎక్సైజ్, ఒంగోలు కె.విజయ, బాపట్ల జిల్లా, ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి జి.దేవదత్తు ఆదేశాల మేరకు బాపట్ల ప్రొహిబిషన్ , ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మూడు మండలాల నందు విస్తృతంగా దాడులు నిర్వహించి (01.10.2024 నుండి 23.11.2024 వరకు) బాపట్ల మండలం నందు 07 డ్యూటీ పెయిడ్ మధ్యం కేసులు నమోదు చేసి, 07 గురు ముద్దాయిలను అరెస్టు చేసి, 12.06 లీటర్ల మధ్యాన్ని సీజ్ చేశారు.బాపట్ల మండలం, ముత్తాయపాలెం గ్రామం నందు ఒక డిఫెన్స్ మధ్యం కేసులో 6.75 లీటర్ల డిఫెన్స్ మధ్యమును సీజ్ చేసి, ఇద్దరు ముద్దాయిలను అరెస్టు చేశారు. పిట్టలవానిపాలెం మండలం నందు ఒక డ్యూటీ పెయిడ్ మధ్యం కేసులో 2.7 లీటర్ల మధ్యాన్ని సీజ్ చేసి, ఒక ముద్దాయిని అరెస్టు చేశారు. కర్లపాలెం మండలం నందు 02 డ్యూటీ పెయిడ్ మధ్యం కేసులు నమోదు చేసి, 02 గురు ముద్దాయిలను అరెస్టు చేసి, 2.52 లీటర్ల మధ్యాన్ని సీజ్ చేశారు.నిన్న అనగా 22.11.2024 న జరిగిన ఎక్సైజ్ దాడులలో కర్లపాలెం మండలం నందు ఒక డ్యూటీ పెయిడ్ మధ్యం కేసులో షేక్ షఫ్రుద్దీన్ అను వ్యక్తిని అరెస్టు చేసి, అతని వద్ద 1.44 లీటర్ల మధ్యాన్ని సీజ్ చేయడమైనది. అధే విధంగా, 09 మంధి పాత బెల్టు కేసులలో ముద్దాయిలను బాపట్ల, తహసిల్దార్ ఎదుట బైండోవర్ చేశామని తెలిపారు.

## జాతీయ గ్రామ ఉత్కర్ అభియాన్



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాల మండలంలోని నల్లకుంట్ల చిలక చర్ల చెంచుగూడెంల నందు ఉప సర్పంచి పుత్తలూరి చిన్న మల్లయ్య అధ్యక్షతన డీటీడబ్ల్యూవో జగన్నాధ రావు ఆదేశంతో షేక్. లాల అహ్మద్ టెక్నికల్ అసిస్టెంట్ ఐటీడీఏ ఎంజిఎన్ఆర్ఇజిఎస్ వారి ఆధ్వర్యంలో ధర్తి అబజన జాతీయ గ్రామ ఉత్కర్ అభియాన్ కార్యక్రమం పై చెంచు ప్రజలకు గ్రామ సభ నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో భాగంగా 17 సంబంధిత మంత్రిత్వ శాఖల సమన్వయంతో 25 రకాల కార్యచంణాలు ప్రధానమంత్రి ఆవాస్ యోజన, గృహ విద్యుతీకరణ, జాతీయ ఆరోగ్య మిషన్, ఎఫ్ ఆర్ ఏ పట్టగల వారికి స్థిరమైన వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, ఆదివాసి అతిథి గృహాలు, ఆదివాసి గ్రామ సడక్ యోజన కింద రోడ్ల నిర్మాణము, ఎఫ్ ఆర్ ఏ కేంద్రాలను నిర్మించటము, జాతీయ సికిల్ సెల్ మిషన్వ్యాధిపై అవగాహన కల్పించడం, అంగన్వాడి సేవలు, ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన, జలజీవన్ మిషన్, ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన, హాస్టల్ ఏర్పాటు, టెలికం సాంకేతిక అభివృద్ధి నిధి, నైపుణ్య భారత్ మిషన్ మొదలగు వాటిపై చెంచు ప్రజలకు అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రంగయ్య హెచ్ఎంలు యు. కనకయ్య, సుధాకర్, రవీంద్ర వెలుగు సిసి మోహన్రావు డిటిడబ్ల్యూఓ ఆఫీస్ ఐటీ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన అవసరం



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: రోజురోజుకు కొత్త పుంతలు తొక్కుతున్న సైబర్ నేరాల పట్ల విద్యార్థులు, ప్రజలు అవగాహన కలిగి ఉండాలని, సోషల్ మీడియాలో వస్తున్న అనేక వెబ్‌సైట్ల ద్వారా సైబర్ నేరగాళ్లు నేరాలకు పాల్పడుతున్నరని ఎస్సై సంపత్ కుమార్ అన్నారు. శనివారం పుల్లలచెరువు మండలం ముటుకుల గ్రామంలోని సిద్ధార్థ హై స్కూల్లో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఎస్సై మాట్లాడుతూ సెల్ ఫోన్‌లో వచ్చే లోన్ యాప్‌ల జోలికి పోవద్దని సూచించారు. నేటి యువత చెడు అలవాట్లకు బానిసలై చివరకు ఆత్మహత్యలకు పాల్పడుతున్నరని,మంచి నడవడిక పైనే జీవితం ఆధారపడి ఉంటుందన్నారు. మహిళలు, విద్యార్థుల రక్షణ కోసం పోలీసు వ్యవస్థ అండగా ఉంటుందని ఆయన అన్నారు.ఏదైనా ఆపదలో ఉంటే 100 నంబర్‌కు డయల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. మోసాలకు గురైతే 1930 నంబర్‌కు డయల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస రెడ్డి ఉపాధ్యాయులు ,పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమస్యల పై వినతి



దర్శి, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా గ్రామ వ్యవసాయ సహాయకులు సంఘం తరుపున క్షేత్రస్థాయిలో పడుతున్న ఇబ్బందులు పని ఒత్తిడి పని భారం ఇతర శాఖ పరమైన పనులు వలన ఇబ్బందుల గురుంచి చెప్పడం జరిగింది జిల్లా వ్యవసాయ అధికారి వారు సానుకూలంగా స్పందించి ఈ సమస్య లపై కలెక్టర్ గారికి చెప్పి వివరించి మీకు ఇతర శాఖ పరమైన పనుల నుంచి సదలింపు ఇప్పించుటకు కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. వో ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు సుబ్బయ్య ని కలిసి వారికీ గ్రామ వ్యవసాయ సహాయకులు పని ఒత్తిడి గురుంచి, ఐ. ఆర్, పి. ఆర్. సి గురుంచి చర్చించడం జరిగింది. జిల్లా అధ్యక్షులు బి . వెంకట సుబ్బయ్య. గౌరవ జిల్లా అధ్యక్షులు జక్కి గణేష్ సాగర్ కార్యదర్శి సి. హెచ్ వెంకటేష్,జిలాని, సుబ్బారావు ,అబ్దుల్ సత్తార్ షేక్, అప్పల సుధాకర్ రావు, సుమంత్, గంగయ్య, అజారుద్దీన్, తదితరులు గ్రామ వ్యవసాయకులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో 41వ బిల్వార్చన మహోత్సవం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లో వేంచేసి యున్న శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత హేమ విఠ లేశ్వర స్వామి వారి దేవస్థానంలో శనివారం శ్రీహేమ విఠలేశ్వర సేవా సమాజం ఆధ్వర్యంలో 41 వ బిల్వార్చన మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.కుంచె శంకరరావు రావు-రామ కోటేశ్వరమ్మ,బండి రామకోటయ్య- శాంతకుమారి,జవ్వాది కోటయ్య-పద్మ,అప్పికట్ల వెంకట దుర్గారావు-భూలక్ష్మి,వడ్డీ శ్రీనివాసరావు-సత్యవతి, సుగ్గన శ్రీనివాసరావు-ప్రమీల దంప తులు లక్ష బిల్వార్చనలో పాల్గొని స్వామి వారికి పూజలు నిర్వహించారు. భక్తుల చేత దేవాలయ ప్రధాన అర్చకులు మురి కిపూడి దుర్గాప్రసాద్ శర్మ పూజలు జరిపి ంచారు.

## డి.ఆర్.డి.ఎ పి.డి పద్మాను కలిసిన తిరువీధుల



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ(వెలుగు) ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.పద్మ ను మర్యాద పూర్వకంగా కలసి శాలువ పుష్ప గుచ్చంతో సన్మానించారు. యానాది హక్కుల పోరాట సమితి అధ్యక్షులు, టీడీపీ రాష్ట్ర నాయకులు తిరువీధుల శంకర్ ప్రసాద్, రేగుల గడ్డ సుబ్రహ్మ ణ్యం, పులిపాటి రమేష్, జిడుగు బాల కోటేశ్వరరావు.

అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్ గా నమోదు చేసుకోవాలి. ఆర్. ఓ.

## అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్‌గా నమోదు చేసుకోవాలి: ఆర్ ఓ



దర్శి, మేజర్‌న్యూస్:అర్హులైన ప్రతి ఒక్కరు ఓటర్ గా నమోదు చేసుకోవాలని ఆర్. ఓ లోకేశ్వరరావు కోరారు.103 దర్శి నియోజకవర్గంలో స్పెషల్ సమ్మరీ రివిజన్ లో భాగంగా నియోజవర్గంలో ఉన్న అన్ని పోలింగ్ బూత్ లలో బూత్ లెవెల్ అధికారులను 2025 జనవరి లో ప్రచురితం కాబోయే ఓటర్ల జాబితా డ్రాఫ్ట్ లిస్ట్ అందుబాటులో ఉంచుతూ కొత్త ఓటర్ల నమోదు, చనిపోయిన ఓటర్ల తొలగింపు, మార్పులు, చేర్పులను నిర్వహించే స్పెషల్ క్యాంపెయిన్ డే రోజున పోలింగ్ కేంద్రాల వద్ద వినియోగించుకోవలసిందిగా కోరడమైనది. నియోజకవర్గంలో తాళ్ళూరు, ముండ్లమూరు, దర్శి, కురిచేడు, దొనకొండ మండలాల్లో పలు గ్రామాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలను దర్శి నియోజవర్గం ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, డిప్యూటీ కలెక్టర్, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ ఎంవీఎస్ లోకేశ్వరరావు సంబంధిత మండల తహశీల్దార్ లు సిబ్బంది తో కలిసి సందర్శించారు.



## మెగా ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతం

కనిగిరి, మేజర్‌న్యూస్: స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో జననీ చారిటబుల్ ట్రస్ట్,శంకర కంటి ఆసుపత్రి మరియు జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్త సహకారంతో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వ హించిన ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతం అయ్యింది. గత నెలలో కంటి ఆపరేషన్ చేయించుకున్న వారికి శంకర కంటి ఆసుపత్రి ఇన్చార్జ్ రవి కుమార్ కంటి ఆపరేషన్ అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలుపై అవగాహన చేశారు. కంటి ఆపరేషన్లకు ఈనెల 24 న ఉదయం 10గంటలకు అమరావతి గ్రౌండ్స్ నుంచి ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనాల్లో పెదకాకాని శంకర ఆసుపత్రికి తరలించనున్నారు.వైద్య శిబిరంలో ఐటీడీపీ నాయకులు షేక్ జంషీర్ అహ్మద్, మద్దిశెట్టి రమాదేవి, షేక్ షరీఫ్, ధనలక్ష్మి, పార్వతి, దొరసాని, రెహ్మాన్, కరిముల్లా,ఖాజా తదితరులు వలంటీర్లుగా వ్యవహరించారు.

## నరేంద్ర మోడీ అభివృద్ధి వల్లనే మహారాష్ట్రలో విజయం



పెద్దదోర్నాల. మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాల్లో బిజెపి మండల కన్వీనర్. సురవరం గండి వీరారెడ్డి మాట్లాడుతూ మన ప్రియతమ భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అఖండ విజయం సాధించిందని, మహారాష్ట్రలో బిజెపిని ఏకపక్షంగా గెలిపించిన మహారాష్ట్ర ప్రజలకి ధన్యవాదాలు తెలియజేశారు.

## మహాధర్నాను జయప్రదం చేయండి




కనిగిరి, మేజర్‌న్యూస్:రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 26న జిల్లా కలెక్టరేట్ వద్ద సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో చేపట్టే మహా ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా నాయకులు చుండూరి రంగారావు, వీరారెడ్డిలు కోరారు. మహా ధర్నా సందర్భంగా శనివారం కనిగిరి పట్టణంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బడుగు వెంకటేశ్వర్లు, రైతు సంఘం నాయకులు పిల్లి తిప్పారెడ్డి, గుజ్జుల బాలిరెడ్డి, సిఐటియు నాయకులు పిసికేశవరావు, నరేంద్ర, శాంత కుమారి, ఓబయ్య, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## కిమ్స్ హాస్పిటల్స్ అధినేత బొల్లినేనిని కలసిన పాములపాటి

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్:కిమ్స్ హాస్పిటల్స్ సంస్థల అధినేత బొల్లినేని భాస్కరరావును మండలంలోని కోవిలంపాడు మిట్టపాలెం గ్రామానికి చెందిన నారాయణస్వామి దేవస్థానం ట్రస్టుబోర్డు మాజీచైర్మన్ పాములపాటి మాధవప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం సికింద్రాబాద్ కిమ్స్ హాస్పిటల్ చైర్మన్ ఛాంబర్‌లో బొల్లినేని భాస్కరరావును కలిసి నారాయణస్వామి దేవస్థానం పట్టువస్త్రంతో సత్కరించి నారాయణస్వామి చిత్రపటాన్ని అందజేశారు. ఈసందర్భంగా మిట్టపాలెం నారాయణ స్వామి దర్శనానికి రావాలని మహాశివరాత్రి సందర్భంగా ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తారని తెలిపారు.

## వైభవంగా సత్యసాయి బాబా జన్మదిన వేడుకలు



పెద్దదోర్నాల. మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాలలోని శ్రీ సత్య సాయి బాబా దేవాలయంలో శ్రీ సత్య సాయి బాబా సేవా సమితి అధ్యక్షులు తంగిరాల రామిరెడ్డి సేవాసమితి సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి బాబా 99వ జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్ద దోర్నాల ఎస్సై వెలగ మహేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయిబాబా పుట్టినరోజు పురస్కరించుకొని పేదలైన వారికి దుప్పట్లు బహుకరించారు, అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అన్నసంతర్పరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీసత్యసాయి బాబాసేవసమితి జిల్లా అధ్యక్షులు తంగిరాల రామిరెడ్డి, గజ్జవల్లి శేఖర్, మొగిలి గుప్తా, కిషోర్, పుల్లారావు, ఈశ్వరయ్య, మహిళా భక్తురాళ్ళు తదితరులు పాల్గొని శ్రీ సత్య సాయిబాబా జయంతిని వైభవంగా నిర్వహించారు.

## గ్రాండ్ క్రిస్మస్ గోడపత్రిక ఆవిష్కరణ



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: పెద్దదోర్నాల మండల పరిధిలోని జీసస్ హీలింగ్ టెంపుల్ నందు గ్రాండ్ క్రిస్మస్ గోడపత్రికలను పాస్టర్స్ యూనియన్ కమిటీ నాయకులు ఆవిష్కరించారు.డిసెంబర్ మాసం 5వ తేది గురువారం సాయంత్రం 6:00 గంటలకు ఆర్. సి. యం. చర్చ్ గ్రౌండ్ నందు "దోర్నాల మండల క్రిష్టియన్ ఇవాంజిలిస్ట్స్ పాస్టర్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గ్రాండ్ క్రిస్మస్" ఏర్పాటు చేయుటకు నిర్ణయించటం జరిగినదని పాస్టర్స్ యూనియన్ ప్రెసిడెంట్ పూర్ణకంటి జేమ్స్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు యలకపాటి ఇశ్రాయేలు, ఉపాధ్యక్షులు బుట్టి పాల్ స్పర్జన్, సెక్రటరీ సింగా ఏసన్న, ట్రెజరర్ యలకపాటి ప్రేమన్న, జాయింట్ సెక్రటరీ యలకపాటి రంజిత్ రాజు, రికార్డు రైటర్ దుండి డేవిడ్ రాజు, దేవుని దాసులు పాస్టర్ బి.అగస్టీన్, సింగా యేసుదానం, యమ్ అశోక్, యమ్ చంద్రశేఖర్, బి సుబ్బయ్య, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## హైస్కూల్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత



మార్కాపురం, మేజర్ న్యూస్. పట్టణంలోని ప్రముఖ వైద్యులు డాక్టర్ దర్శి రామకృష్ణ శనివారం మార్కాపురం పూల సుబ్బయ్య కాలనీలోని మునిసిపల్ హైస్కూల్ 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు తెలుగు ఇంగ్లీష్‌కు సంబంధించిన మెటీరియల్ అందజేశారు. ఈసందర్భంగా అందరూ మంచి మార్కులతో పాస్ కావాలని ఆకాంక్షించారు. మరియు 550 అంతకంటే ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు మంచి బహుమతి ఇస్తానని ప్రకటించారు. డాక్టర్ దర్శి రామకృష్ణ గారికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.ఎస్.ఎ.ఎల్.రవికుమార్ ధన్యవాదాలు తెలియ జేసి సత్కరించారు. ప్రత్తి వెంకటేశ్వర్లు, టీచర్లు కె.వి.రమణారెడ్డి, కె.వెంకటేశ్వరరావు, సుధాకర్, బాదుల్లా, శ్రీనివాసరెడ్డి, ఆదిలక్ష్మి, సువర్చలా రాణి, జయప్రకాష్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ మల,మూత్ర విసర్జన చేస్తే జరిమానా : మున్సిపల్



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణాన్ని బహిరంగ మల, మూత్ర విసర్జన రహిత పురపాలక సంఘంగా తీర్మానించినట్లు మునిసిపల్ కమీషనర్ కె.డానియల్ జోసఫ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పురపాలక సంఘం పరిధిలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పట్టణంలోని పొదుపు మహిళా స్వయం సహాయక సభ్యులు, వార్డు సభ్యులతో కలిసి బహిరంగ మల, మూత్ర విసర్జన రహిత పట్టణంగా తీర్మానించా మన్నారు. ప్రజలంతా సహకరించి బహిరంగ ప్రదేశాల్లో మల, మూత్ర విసర్జన చేయకుండా ఉండాలని, ఒకవేళ అలా చేస్తే రూ.500 జరిమానా, 10 రోజుల జైలు శిక్ష విధిస్తామని హెచ్చరించారు. తీర్మానంపై అభ్యంతరం ఉంటే పురపాలకసంఘము కార్యాలయంలో తెలియచేయాలని కమీషనర్ సూచించారు.

## 399 అక్రమ మద్యం సీసాలు ధ్వంసం



టంగుటూరు మేజర్ న్యూస్: 399 అక్రమ మద్యం సీసాలను శనివారం రాత్రి టంగుటూరు కొండేపి రోడ్డు లోని ఫ్లై ఓవర్ వద్ద ధ్వంసం చేసినట్లు ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు తెలిపారు.ప్రకాశం జిల్లా ఎస్పీఏ,ర్, దామోదర్ ఆదేశాల మేరకు2023-2024 సంవత్సరాలలో టంగుటూరు పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన అక్రమ మద్యం కేసుల్లో 399 అక్రమ మద్యం సీసాలను బుల్డోజర్ తో ధ్వంసం చేసినట్లు ఆయన తెలిపారు. వీటిలో 380 క్వార్టర్ బాటిల్స్,16 ఫుల్ బాటిల్స్, మూడు బీరు బాటిల్లను ఒంగోలు డి.ఎస్.పి రాయపాటి శ్రీనివాస్, ఎక్సైజ్ డిఎస్పి ఈ, వెంకట్ సింగరాయకొండ సిఐ సిహెచ్ హజరత్తయ్య, ఎక్సైజ్ సీఐ ఈశ్వరరావు తదితర పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో30 కేసుల్లోని 399 మద్యం సీసాలతో పాటు నాటుసారా సంబంధించిన కేసులోని 15 లీటర్ల నాటు సారాయిని బుల్డోజర్ తో కొండేపి ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద ధ్వంసం చేసినట్లు ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు తెలిపారు.



## ఎమ్మెల్యే ముత్తుములకు శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ నాయకులు

గిద్దలూరు మేజర్‌న్యూస్: ఏపీ అసెంబ్లీ సమావేశాలు ముగించుకొని, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులుగా నియమితులై గిద్దలూరు పట్టణానికి వచ్చిన ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డిని నియోజకవర్గం లోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మర్యాద పూర్వకంగా కలిసి పూలమాల శాలువా వేసి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి ఏపీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ లో స్థానం కల్పించటం తమ నియోజకవరర్గానికి ఎంతో గర్వకారణంగా ఉందని, ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి, నారా చంద్రబాబునాయుడుకి గిద్దలూరు నియోజకవర్గం తరుపున ధన్యవాదములు తెలిపారు.

## ఐటిడిఏ అధికారి గిరిజన గోధుమల తనిఖీ



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: పెద్దదోర్నాలలో ప్రాజెక్ట్ అధికారి, ఐ.టి.డి.ఎ., శ్రీశైలం కె.వెంకటశివప్రసాద్ గిరిజన కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ, దోర్నాల కార్యాలయాన్ని సందర్శించారు. అలాగే గిరిజన గోదాములను తనిఖీ చేసారు. గోదాములను పరిశుభ్రంగా ఉంచాలని, సరుకును ఎప్పటికప్పుడు పాఠశాలకు తరలించాలని సరుకును స్టాక్ పెట్టుకోవద్దని ఆదేశించారు. అలగే జి.సి.సి. స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించి తగు సూచనలు చేసారు. మేనేజర్, జి.సి.సి., దోర్నాల వారికి తగు సూచనలు చేయడం జరిగింది.

## టీడీపీ సభ్యత్వ నమోదును విజయవంతం చేసిన రాష్ట్ర కార్యదర్శి గునుపూడి



పొదిలి,మేజర్‌న్యూస్: నగర పంచాయతీలో 235, 236, 237ల పోలింగ్ కేంద్రాల పరిధిలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమ నమోదును టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ శనివారం విజయవంతం చేశారు. ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొనాలని, సభ్యత్వం ప్రయోజనాలు గురించి వివరించారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో యూత్ కన్వీనర్లు దివ్వెల మురళి,పెరుమాళ్ళ చెంచు నారాయణ, గునుపూడి చేతన్ బాబు, సామి సూరి, మాజీ ఉపసర్పంచ్ జిలాని భాష తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయిలో స్పెల్ బి

సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండల స్థాయిలో మొదటిసారిగా స్పెల్ బి కార్యక్రమాన్ని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నిర్వహించినట్లు ఎంఈఓలు వి కోటేశ్వరరావు దినేష్ కుమార్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ఎంపీపీ ఏనుబర్ల ఎల్లమంద పాల్గొన్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మొదటి బహుమతిని వెల్లల చెరువు హెచ్ సి పాఠశాల వారు పొందగా ద్వితీయ స్థానాన్ని రామిరెడ్డి పాలెం పాఠశాల విద్యార్థులు తృతీయ స్థానాన్ని పాత మాగులూరు విద్యార్థులు కైవసం చేసుకున్నట్టు తెలిపారు.

## 'పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల చట్టం'

# పటిష్టంగా అమలు చేయాలి

### చట్టంపై మహిళలకు అవగాహన కల్పించాలి

### వర్క్‌షాప్‌లో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలోని అన్నీ ప్రభుత్వ, ప్రవేటు కార్యాలయాల్లో 'పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల చట్టం, 2013 'పటిష్టంగా అమలు జరిగేలా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. ఒంగోలు కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్లో 'పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపుల చట్టం-2013'కు సంబందించి మహిళా శిశు సంక్షేమ శాఖ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వర్క్ షాప్‌లో జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, సీనియర్ సివిల్ జడ్జి జి. దీనా పాల్గొని జ్యోతి ప్రజల్వన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్నీ ప్రభుత్వ, ప్రవేటు కార్యాలయాల్లో 'పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల (నివారణ, నిషేధం, పరిష్కార) చట్టం, 2013 'పటిష్టంగా అమలు జరిగేలా ప్రతి మహిళ ఈ






చట్టంపై పూర్తి అవగాహన కల్గివుండాలన్నారు. ఈ చట్టం 2013లో రావడం జరిగిందని, ఈ చట్టం కింద రాష్ట్రంలో ఇప్పటివరకు 41 కేసులు మాత్రమే నమోదు కావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. సీనియర్ సివిల్ జడ్జి జి. దీనా మాట్లాడుతూ మహిళలకు రాజ్యాంగపరంగా ఇచ్చిన హక్కులను పరిరక్షించడం, పనిచేస్తున్న ప్రదేశాల్లో ఉద్యోగ భద్రతా కల్పించడం, ఉద్యోగ విధులు నిర్వర్తించడానికి సంతోషకరమైన, సురక్షితమైన వాతావరణం కల్పించడం 'పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల చట్టం-2013 'ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ చట్టం పటిష్టంగా అమలుకు అంతర్గత కమిటీల ఏర్పాటు ముఖ్యమన్నారు. ఈ చట్టంపై ప్రతి మహిళా పూర్తిగా అవగాహన కలిగివుండాలన్నారు. తొలుత లైంగిక వేధింపుల నిరోధక చట్టం అమలులో బాగంగా ఆంధ్రప్రదేశ్ జాయింట్ యాక్షన్ కమిటీ అమరావతి జిల్లా మహిళా విభాగం ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన షీ బాక్స్ (పిర్యాదుల బాక్స్)ను జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ప్రారంభించారు. ఈ వర్క్ షాప్‌లో ఐసిడిఎస్ పిడి మాధురి, పొదిలి సిడిపిఓ సుధా, మాధురి, డిఆర్డిఏ పిడి వసుంధర, జిల్లా దివ్యాంగుల శాఖ ఎడి అర్చన, వివిధ శాఖల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు, ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు దైవత్వంతో సమానం

### జీవితంలో ఉన్నత శిఖరాలకు వెళ్లాలంటే లక్ష్యంతో ముందుకు వెళ్లాలి

### గురుపూజోత్సవ వేడుకల్లో కందుకూరు డిప్యూటీ కలెక్టర్ పూజ

### మాఊరి పిల్లలు దేశస్థాయిలో గుర్తింపు పొందాలి: డాక్టర్ చాపల వంశీకృష్ణ

ఒంగోలు, కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : ఉపాధ్యాయులకు విద్యార్థులకు మధ్య ఉన్న సంబంధం దైవత్వంతో సమానమని కందుకూరు డిప్యూటీ కలెక్టర్ శ్రీపూజ అన్నారు. శనివారం కొత్తపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన 2024 గురు పూజోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీదేవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్ శ్రీపూజ మాట్లాడుతూ 6 నుండి 10 తరగతులు చదివే విద్యార్థుల కాన్సెప్ట్ ఎలా ఉంటుందో పరిశీలించి ఉపాధ్యాయులు బోధించాలన్నారు. ప్రతి విద్యార్థి ఉపాధ్యాయులను అనుకరణ చేస్తారన్నారు. సమాజంలో ఉపాధ్యాయులు పెద్దలను చూసి పిల్లలు భావిభారత పౌరులు అవుతారన్నారు. జీవితంలో ఒక ఉన్నత స్థాయికి వెళ్లాలంటే టార్గెట్ తో ముందుకు వెళ్లాలని విద్యార్థులకు సూచించారు. సెల్‌ఫోన్ ద్వారా ప్రపంచ విజ్ఞానం తెలుసుకోవచ్చని దాన్ని సద్వినియోగ పరచుకోవాలన్నారు. శ్రీరాం సూపర్ స్పెషాలిటీ వైద్యులు వంశీకృష్ణ మాట్లాడుతూ 65 సంవత్సరాలు చరిత్ర కలిగిన కొత్తపట్నం జిల్లా






పరిషత్ ఉన్నత పాఠశాలలో కేవలం ముగ్గురు మాత్రమే వైద్య వృత్తి చేపట్టారని, అందులో ఒకరు మాత్రమే ఎంఎస్ నేను మాత్రమే చేశానని సగర్వంగా చెప్పగలిగారు. విద్యా వైద్య రంగానికి సాధ్యమైనంత వరకు ఉచితంగా సేవలు చేస్తానన్నారు. కే. పల్లెపాలెం కొత్తపట్నంలో 6000 మంది విద్యార్థులను దత్తత తీసుకొని రాత పుస్తకాలు ఉచితంగా అందిస్తున్నామన్నారు. వాటిపై విద్యార్థులు ఫోటోలు కూడా ఉంటాయన్నారు. ప్రతి ఆగస్టు 15కు విద్యార్థులకు మెరిట్ అవార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు. గతంలో కేవలం పల్లెపాలెం వరకు మాత్రమే పరిమితమైన ఈ కార్యక్రమం నేడు మండల స్థాయికి తీసుకొని రావడం జరిగింది అన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా ఈ గ్రూపులో ఉత్సవాన్ని నిర్విరామంగా అమలు చేస్తున్నామని తెలిపారు. మా ఊరి పిల్లలు దేశ స్థాయిలో గుర్తింపు రావాలని ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. మండలంలో ఐదుగురిని ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించి సన్మానించి క్యాష్ అవార్డు ఇవ్వడం జరిగిందన్నారు. డిప్యూటీ కలెక్టర్ శ్రీ పూజ హెచ్ఎంఎం శ్రీదేవి, ఎంఈఓ పద్మావతి, జీవశాస్త్ర ఉపాధ్యాయిని కే. ధనలక్ష్మితో పాటు హైస్కూల్లో పనిచేస్తున్న సుమారు 50 మంది ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు చాపల శాంతకుమారి, ఒంగోలు డిప్యూటీ డీఈవో చంద్రమౌళీశ్వర రావు, కొత్తపట్నం ఎంఈఓ 1, 2 తులసి కుమారి, పద్మావతి, హెచ్ఎంఎం శ్రీదేవి, విశ్వ భారతి కాలేజ్ ఫిజిక్స్ లెక్చరర్ శ్రీనివాసులు, విశ్రాంత ఉపాధ్యాయుడు చిరంజీవి, శ్రీవాణి విద్యానికేతన్ డైరెక్టర్ కోటేశ్వరరావు, పాఠశాల పూర్వ విద్యార్థులు బంగారయ్య, పిన్ని వెంకటేశ్వర్లు, స్టాఫ్ సెక్రటరీ హరిబాబు, స్కూల్ ఫస్ట్ అసిస్టెంట్ సాయి కిషోర్, శ్రీ వాణి విద్యానికేతన్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ను కూడా సన్మానించారు. విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## పర్చూరు అభయాంజనేయ స్వామిని దర్శించుకున్న మంత్రులు



పర్చూరు, మేజర్‌న్యూస్: పర్చూరు వై.జంక్షన్ కపిస్తలి అభయాంజనేయ స్వామి దేవాలయంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దంపతులు, రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్, స్థానిక ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావులు శనివారం దర్శించుకున్నారు. తొలుత వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. గత సార్వత్రిక ఎన్నికలకు ముందు అప్పటి స్థానిక శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు పిలుపుమేరకు పర్చూరులో వేంచేసియున్న అభయాంజనేయ స్వామిని దర్శించుకోవడం జరిగింది. తదనంతరం ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం విజయఢంకా మోగించటం గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, ఏలూరి సాంబశివరావు అధికారంలోకి వచ్చాక తొలిసారి స్వామివారిని దర్శించుకున్నారు. మంత్రులు, ఎమ్మెల్యే ఏలూరికి ఆలయ కమిటీ మేళ తాళాలు, పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, మంత్రులను ఆలయ కమిటీ సభ్యులు దుశ్శాలువాలతో సత్కరించారు. దేవాలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఏలూరి, మంత్రులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, తెలుగుదేశం, బిజెపి, జనసేన కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.





## రమణయ్య దిశదిన కర్మలో దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నెల్లూరు జిల్లా దగదర్తిలో తాళ్లూరు రమణయ్య నాయుడు దశదినకర్మలో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ పాల్గొన్నారు. నెల్లూరు జిల్లా మంత్రి ఆనం రాంనారాయణరెడ్డి, శాసనసభ్యులతో కలిసి పాల్గొని రమణయ్య నాయుడు చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసిన డిఆర్వో గంగాధర్ గౌడ్



బాపట్ల, మేజర్‌న్యూస్: శాసనమండలి ఎన్నికలకు సంబంధించి ముసాయిదా ఓటర్ల జాబితాను జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్ విడుదల చేశారు. శాసన మండలికి సంబంధించిన ముసాయిదా ఓటర్ల జాబితాను స్థానిక కలెక్టరేట్లో శనివారం ఆయన విడుదల చేశారు. ఉమ్మడి గుంటూరు పరిధిలోని బాపట్ల జిల్లాకు చెందిన 12 మండలాల నుంచి 20వేల 387 ఓట్లు నమోదయ్యాయన్నారు. అందులో 12, 833 మంది పురుష ఓటర్లు ఉండగా, 7,500 మంది మహిళ ఓటర్లు, ఇతరులు మరో నలుగురు ఉన్నట్లు ప్రకటించారు. ఇప్పటివరకు నమోదైన ఓటర్ల జాబితా వివరాలను ఆయన తెలిపారు. గ్రాడ్యుయేషన్ పొందిన వారంతా తమ ఓటు హక్కు కొరకు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన చెప్పారు. గుంటూరు జిల్లా పరిధిలోని శాసనమండలి ఎన్నికలకు ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎన్నికల విభాగం ఇన్చార్జి పర్యవేక్షకులు షేక్ షఫీ, తదితరులు పాల్గొన్నారు.

## మినుము రైతులుకు అవగాహనా




ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలం లోని పోలవరం గ్రామం లో మినుము సాగు చెసిన రైతులు కు అవగాహనా కల్పించారు.కె. వి. కె ఆధ్వర్యంలో సామూహిక ప్రథమ శ్రేణి ప్రదర్శల క్షేత్రం పథకం నందు ఎంపిక చేసిన 25 మంది రైతులు కు 10 కేజీలు మినుములును ఎస్.యు.ఎస్ వెంకటేశ్వరరెడ్డి అంద చేశారు.మండల వ్యవసాయ అధికారి ఫరుక్ మాట్లాడుతూ రబీ సీజన్ లో అపరాల పంట సాగులో తీసుకోవాల్సిన వివిధ చర్యలు అయిన విత్తన శుద్ధి, యాజమాన్యం పురుగులు, తెగులు యాజమాన్యం పై అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమం లో అభ్యుద ́య రైతులు, సర్పంచ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణ మంచి నడవడిక కలిగి ఉండాలి



పాదిలి, మేజర్‌న్యూస్: విద్యార్థులు క్రమశిక్షణ మంచి నడవడిక తో మెలగాలని సీఐ టివెంకటేశ్వర్లు సూచించారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ట్రాఫిక్, బాల్యవివాహాలు, మాదక ద్రవ్యాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుపై శ్రద్ధ పెట్టడంతో పాటు రోడ్డు ప్రమాదాలు వంటి పలుఅంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.ప్రతి ఒక్క విద్యార్థి విద్యారంగంలో రాణించాలని, ఎటువంటి చెడు అలవాట్లకు పాల్పడవద్దని చదువుతో పాటు ఆటలపై శ్రద్ధ పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల ఉద్దేశించి ఎస్సై వి. వేమన మాట్లాడారు. కార్యక్రమంలోవిద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు గురించి గ్రామాలలో ప్రచారం చేయండి: ఏ డి ఏ

కొల్లూరు, మేజర్‌న్యూస్: ఆర్.ఎస్.కె సిబ్బంది అందరూ ధాన్యం కొనుగోలు గురించి గ్రామాల్లో ప్రచారం చేయాలని రేపల్లె ఏడిఏ విజయ్ బాబు అన్నారు. శనివారం మండల కేంద్రమైన కొల్లూరు మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జెసి ఆదేశాల మేరకు వరి సాగు చేసిన ఆర్ ఎస్ కె సిబ్బంది మిల్లర్స్ ప్రొక్యూర్ మెంట్ ఉపయోగపడుతుందన్నారు.

# యూటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలను విజయవంతం చేయాలి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: స్వర్ణోత్సవ మహాసభల సన్నాహ కార్యక్రమం స్థానిక యూ.టీ.ఎఫ్ ఆఫీస్ నందు అధ్యక్షులు డాక్టర్ మొర్రి. పిచ్చయ్య అధ్యక్షతన శనివారం జరిగినది. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూ.టీ.ఎఫ్) జిల్లా స్వర్ణోత్సవ మహాసభలు నవంబర్ 24,25 వ తేదీలల్లో ఒంగోలులో ఘనంగా నిర్వహిస్తున్నారని ,ఈ మహాసభలను విజయవంతం చేయాలని గిద్దలూరు మండల యూ.టీ.ఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ మొర్రి. పిచ్చయ్య, ఈ.వెంకటేశ్వర్లు కోరారు. యూ.టీ.ఎఫ్ స్థాపించి 50 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా జిల్లా మహాసభలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఉపాధ్యాయులకు వివిధ రంగాలల్లో పోటీ నిర్వహించి జిల్లా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన వారికి బహుమతులు కూడా ఇవ్వనున్నారు. ఒంగోలులో 24 వ తేదీ పీ.వి.ఆర్ బాలురు హైస్కూల్ నుంచి టి.టి.డి కళ్యాణ మండపం వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం భారీ బహిరంగ సభ ఉంటుందన్నారు. గిద్దలూరు మండలంలోని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం మండల కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## మౌంట్‌ఫోర్ట్ పాఠశాల నందు ఎన్‌సిసి ఏ సర్టిఫికెట్లు అందజేత



రేపల్లే, మేజర్‌న్యూస్: అన్ని రంగాలతో పాటు విద్యార్థి దశ నుండే మాతృ దేశము పట్ల ప్రేమ కలిగి దేశ రక్షణలో కూడా భాగస్వాములు కావాలని ఎన్. సి.సి 22ఏ ఆంధ్ర బెటాలియన్ నాయన్ శుభేదర్ జ్యోతి సింగ్ విద్యార్థులకు సూచించారు. శనివారం స్థానిక మౌంట్ పోర్ట్ పాఠశాల నందు శిక్షణ పొందిన ఎన్. సి.సి. 2022-24 బ్యాచ్ విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా జ్యోతి సింగ్ మాట్లాడుతూ ఎన్. సి.సి లో చేరటం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయని అన్ని పాఠశాలలకి ఈ అవకాశం ఉండదని మీకు లభించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకి సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ బ్రదర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు మంచి క్రమ శిక్షణతో, సోదర భావం కలిగి దేశ భక్తి పెంపొందించుకొని గొప్ప పౌరులుగా ఎదగాలని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హవల్దార్-విజయ్ పాల్ సింగ్, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ బ్రదర్ ప్రదీప్ రెడ్డి,ఎన్.సి.సి ఉపాధ్యాయులు బాబావాలి ఖాన్, హరికృష్ణ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతుల వద్ద ధాన్యం కొనుగోలు



రేపల్లే, మేజర్‌న్యూస్: భారత ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలకు లోబడి రైతులు వద్ద ఉన్న ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయబడతాయని మండల తహశీల్దార్ మోర్ల శ్రీనివాసరావు తెలిపారు.. శనివారం స్థానిక కార్యాలయంలో రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు ఖరీఫ్ సీజన్ 2024 -25 కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలకి లోబడే విధంగా మెరుగుపరుచుకొని సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రతి రైతు ఈ పంటల నమోదు నందు నమోదు చేసుకోవాలని ఈ కేవైసీ పూర్తయిన రైతులు తమ ధాన్యాన్ని విక్రయించుటకు అర్హులన్నారు. ఈ కేవైసీ చేసిన వారి వద్ద నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారి విజయబాబు మాట్లాడుతూ ప్రభుత్వం ధాన్యానికి మద్దతు ధరను ప్రకటించిందని అందులో భాగంగానే సాధారణ రకం క్వింటా 2,300 రూపాయలు, 75 కేజీల బస్తా 1725, 40 కేజీల బస్తా 920 రూపాయలు అని తెలిపారు. ఏ గ్రేడ్ రకం క్వింటా మద్దతు ధర 2320, 75 కేజీలు బస్తా 1740, 40 కేజీల బస్తా 928 రూపాయలుగా నిర్ధారించిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో ఆటపాటలతో విద్య



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: చిన్నారులకు అంగన్వాడి కేంద్రంలో విద్యతోపాటు ఆటపాటలతో విద్య అందించడంలో కామేపల్లి సెక్టర్ పరిధిలోని సతుకుపాడు ఎస్సీ కాలనీ అంగన్వాడి పాఠశాలలో చోటుచేసుకుంది అయితే ఈ పాఠశాలలో 8 మంది పిల్లలకి అంగన్వాడి కార్యకర్త భాగ్యలక్ష్మి పిల్లలకు పాఠశాల విధులు నిర్వహించే సమయంలో ఆటపాటలతో విద్యా అందిస్తున్నారు అయితే నేర్చుకున్న పాఠాలను విద్యార్థులచే రిప్లై చేయించుకోవడం వారి చేత తెలుసుకుంది నేర్చుకుంది పిల్లలచే తెలియపరచడం ఈ పాఠశాలల ప్రత్యేకత అయితే ఈ పాఠశాలలో నేర్చుకున్న అంశాలు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించడం ఎప్పుడు అడిగినా పిల్లలు సిద్ధంగా నేర్చుకున్న అంశాలను చెప్పడానికి సిద్ధంగా ఉన్న అంగన్వాడి కార్యకర్త పనితీరు బెస్ట్ గా ఉంది ఈ విషయంపై కార్యకర్త భాగ్యలక్ష్మి ప్రశ్నించగా మేము వచ్చింది పిల్లలకు పాఠాలు చెప్పటం వాళ్ళు నేర్చుకున్న అంశాలు తెలుసుకోవాలంటే మళ్లీ వాళ్ళని మనం అడిగితే చెప్పే విధంగా పిల్లలు తయారు చేయడం కోసం మా విధులు చేపడుతున్నట్టు కార్యకర్త తెలిపారు.

# యుటిఎఫ్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక




రేపల్లే, మేజర్‌న్యూస్: పోరాట మార్గంగానే సమస్యలను పరిష్కరిస్తూ నిరంతరం ఉపాధ్యాయులను చైతన్యం చేసే సంఘం యుటిఎఫ్ అని యుటిఫ్ జిల్లా కార్యదర్శి ఎన్నికల పరిశీలకులు ఎంవిబి సుబ్రహ్మణ్యం ఎన్నికల అధికారి బి వినోద్ కుమార్ అన్నారు. యుటిఎఫ్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక పట్టణంలోని యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయం లో జరిగింది. ఎన్నికల అధికారిగా బి వినోద్ కుమార్ వ్యవహరించారు. పరిశీలకులుగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం వి బి సుబ్రహ్మణ్యం వ్యవహరించారు. నూతన అధ్యక్ష కార్యదర్శి లుగా జి.శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి- వివి సుబ్బారావు, ఆర్థిక కార్యదర్శి కె.పున్నారావు,గౌరవ అధ్యక్షులు వి.రాధాకృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు- ఏం. నవీన్ కుమార్, మహిళా ఉపాధ్యక్షులు టీ.ఉదయభాను ఎన్నికయ్యారు. నూతన కమిటీ సభ్యులచే ఎన్నికల పరిశీలకుడు బి.వినోద్ కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. మండలంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పట్ల తమ వంతు బాధ్యతగా పనిచేస్తామని నూతన కమిటీ వివరించింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో పుస్తకాల పంపిణీ



దొనకొండ, మేజర్‌న్యూస్: స్థానిక గౌతమి డిగ్రీ కళాశాలలోని విద్యార్థులకు మండల నాయకులు దర్శి నియోజకవర్గ తెలుగు యువత కార్యదర్శి కుందుర్తి లక్ష్మణ్ తన సొంత నిధులతో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు కళాశాలకు మంచి పేరు సంపాదించాలని కోరారు ఈ కార్యక్రమంలో మోడీ వెంకటేశ్వర్లు దొనకొండ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పోతిపోగు చెన్నయ్య కొమ్మ తొట్టి సుబ్బయ్య మోడీ ఆంజనేయులు తోహిద్ బాబు ఫయాజ్ మస్తాన్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదు కార్యక్రమం



దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్దన్న పాలెం గ్రామంలో దర్శి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆదేశాలతో వీరపునేని వెంకన్న చౌదరి అధ్యక్షతన మండల సీనియర్ నాయకుడు బత్తుల గాలయ్య జలసూత్రం శ్రీను ఆధ్వర్యంలో సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్క కార్యకర్తకి తెలుగుదేశం పార్టీ భరోసాగా నిలుస్తుంది అన్నారు. కార్యక్రమంలో కామేపల్లి చెంచయ్య వల్లపునేనిఆదినారాయణ దుగ్గెంపూడి కోటేశ్వరరావు విప్పర్ల శేషు సింగమనేని హనుమంతరావు, చౌదరి బోయపాటి సుబ్బయ్య డేవిడ్ సన్ పెద్దన్న పాలెం గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు సంఖ్యలో పాల్గొన్నారు.

## సభ్యత్వంతో కార్యకర్తకు భరోసా



దొనకొండ, మేజర్‌న్యూస్: స్థానిక మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నాగులపాటి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో మండలంలోని 18 పంచాయతీల గ్రామ పార్టీ నాయకులతో మండల సీనియర్ నాయకులతో సభ్యత్వ నమోదు కార్యక్రమం పై సమీక్ష సమావేశం నిర్వహించారుతెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి సభ్యత్వ నమోదును గురించి వారి గ్రామాల్లోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు తెలియపరచి సభ్యత్వం వల్ల కలుగు ప్రయోజనాలను వారికి వివరించి సభ్యత్వం నమోదు చేసుకునేలా వారికి అవగాహన కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన హంగులతో రూపుదిద్దుకుంటున్న సర్కిల్ కార్యాలయం



పొదిలి, మేజర్‌న్యూస్: పొదిలి పాత పోలీస్ స్టేషన్ భవనం నూతన హంగులతో సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాల యంగా రూపుదిద్దుకోబోతుంది. ప్రధాని రహదారి పక్కనే ఈ కార్యాలయం ఏర్పాటు కానుంది. పనులను దగ్గర ఉండి పర్యవేక్షిస్తున్న పొదిలి సిఐ టి వెంకటేశ్వర్లు, ఎస్ ఐ వి. వేమనలు పర్వేక్షిస్తున్నారు.అతి త్వరలోనే పనులు పూర్తి చేయించి జిల్లా ఎస్పీ దామోదర్ చేతుల మీదుగా ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్న సిఐ తెలిపారు. వారి వెంట హెడ్ కానిస్టేబుల్ అమీర్ పాల్గొన్నారు

## నల్లమడుగుల పంచాయతీలో శానిటేషన్



సిఎస్ పురం, మేజర్‌న్యూస్: మండలంలోని నల్లమడు గుల గ్రామపంచాయతీ పరిధిలో శనివారం సర్పంచ్ సూరిపోగు రాజమ్మ ఆంథోని అధ్వర్యంలో పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు శానిటేషన్ చేపట్టారు. ఈసం దర్భంగా గ్రామంలో రహదారులు ,మురుగునీరు కాలు వల వెంబడి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఇటీవల వర్షాలకు దోమలు రాకుండా అంటువ్యాధులు సోకకుండా పారిశుధ్య నివారణ కార్యక్రమం చేపట్టినట్లు గ్రామపంచాయతీలోని ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్నిసమస్యలు పరిష్కరించడానికి కృషిచేస్తామని పంచాయతీ అభివృద్ధికి గ్రామస్థులు సహకరించాలని అన్నారు.

## మహిళల నుండి 30 క్వాటర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు




గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు మండలం ఉయ్యా లవాడ గ్రామంలో పోలీసులు మెరుపు దాడి చేసిన పోలీ సులు గ్రామంలో అక్రమంగా బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న మహిళను ఆమె వద్ద 30 క్వాటర్ బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసిన గిద్దలూరు సిఐ సురేష్ వారి బృందం..

## ఆటో డ్రైవర్లు నియమాలు పాటించాలి ఎస్సై కె.మాధవరావు



హనుమంతుని పాడు,మేజర్‌న్యూస్: మండల పరిధిలోని హనుమంతునిపాడు టూ గొట్ల గట్టు రోడ్డులోని కొం డారెడ్డిపల్లి గ్రామం వద్ద ఆటోలను తనిఖీ నిర్వహించిన ఎస్సై కె మాధవరావు ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ హాటోలలో పరిమితిని మించి ప్రయాణికులు ఎక్కి ంచుకోవటం వలన ప్రమాదాలు ఎక్కువ జరుగు తున్నా యని అలాగే ప్రతి డ్రైవరు డ్రైవింగ్ లైసెన్స్ పొంది ఉండా లని బండి పత్రాలు ఇన్సూరెన్స్ రెన్యువల్ చేసుకో వాలని అన్నారు అనంతరం ఈ చలానా నిర్వహించారు కార్యక్ర మంలో ఆటో డ్రైవర్లు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మహారాష్ట్ర ఎన్నికల్లో బిజెపి ఘన విజయం పట్ల హర్షం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మహారాష్ట్ర ఎన్నికల్లో బిజెపి ఘన విజయం పట్ల బీజేపీ అధ్యక్షుడు అప్పిశెట్టి ఉదయ శంకర్ హర్షం వ్యక్తం చేశారు మొత్తం 288 సీట్లకుగాను 230 సీట్లు బిజెపి గెలిచి తన సత్తా చాటిందని అన్నారు కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం పనితీరుకు ఈ విజయం నిదర్శనమని అన్నారు దేశంలోని అన్ని రాష్ట్రాల్లో బిజెపి తమ సత్తా చాటిందని మోడీ నాయకత్వం లో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనిస్తుందని అన్నారు ఈ ఘన విజయం మహారాష్ట్ర ప్రజలకు అంకితం అని ఆయన తెలిపారు రాష్ట్రంలో కూడా బిజెపి ప్రభుత్వం పుంజుకుం టుందని రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బిజెపి దృఢంగా బలమైన పార్టీగా అవతరించబోతుందని ఆయన ఆశ భావం వ్యక్తం చేశారు మోడీ నాయకత్వంలో పనిచేసేందుకు అన్ని పార్టీల నాయకులు సిద్ధంగా ఉన్నారని ఆయన పాలన ఆశాజనకంగా ఉందని అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు దేశంలో రాష్ట్రంలో బిజెపి ఘన విజయం సాధిస్తుందని కూడా ఆయన ఈ సందర్భంగా అన్నారు మహారాష్ట్ర ఎన్నికల్లో ఘన విజయ సాధనకు కృషిచేసిన బిజెపి రాష్ట్ర నాయకత్వానికి జాతీయ నాయకత్వానికి ఆ రాష్ట్ర ప్రజలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు .

# సచివాలయ సిబ్బంది పనివేళలో అందుబాటులో ఉండాలి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక సంఘం పరిధిలోని వివేకానంద కాలనీ 9వ సచివాలయను మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి పరిశీలించారు. వివేకానంద కాలనీ సొసైటీ సభ్యులు, మున్నం వారి పాలెం గ్రామ పెద్దలు మునిసిపల్ కమిషనర్ జి. రఘునాథ రెడ్డి దృష్టికి వెంటనే వార్డులో ఉన్న సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తానని అన్నారు. అనంతరం సచివాలయ సిబ్బందితో మాట్లాడుతూ సచివాలయ పనివేళల్లో అందుబాటులో ఉండాలని పారదర్శకమైన సేవలను అందించారు. విధుల్లో ఎటువంటి అలసత్వం వహించిన సహించేది లేదని అన్నారు. త్రాగునీరు,పారిశుద్ధ్యం విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. వారి వెంట పట్టణ ప్రణాళిక అధికారి ఎస్. మల్లికార్జున్, రెవెన్యూ అధికారి అబ్దుల్ జబ్బార్, అసిస్టెంట్ ఇంజనీర్ డి.ప్రసాద్ శానిటరీ ఇన్స్పెక్టర్ సి.హెచ్.కరుణ, మెప్మా సి.ఎం.ఎస్.సుబ్రహ్మణ్యం ఉన్నారు.

## యువకుడు ఆత్మహత్యాయత్నం



బాపట్ల, మేజర్‌న్యూస్: తన ప్రేమను వివాహిత నిరాకరి స్తుందని మనస్థాపనతో ఓ యువకుడు ఎలుకల ముందు తిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వివరాలు పరిశీ లిస్తే.ఒంగోలు పట్టణం ఏకలవ్య నగర్ వంట కాలనీకి చెందిన పోలిచెర్ల శ్రీరామ్ జహీరాబాద్ సమీపంలో ఎస్ ఎస్ హార్డ్వేర్ ప్రైవేట్ కంపెనీ నందు రోజువారి కూలీగా పనిచేస్తూ గతంలో తను పనిచేసిన ప్రైవేటు వైద్యశాల నందు పరిచయమైన బాపట్ల మండలి పరిధిలోని బేతపూడి గ్రామానికి చెందిన వివాహిత ను బట్టల షాపులో రోజువారి కూలీగా చేర్పించి జీవనం సాగిస్తున్న క్రమంలో మహిళా బంధువులకు అనారోగ్యంగా ఉందని చెప్పి వచ్చేసిందని వారం రోజులు గడుస్తున్నా తిరిగి రావట్లేదని ఫోన్ చేసినా తీయట్లేదని బేతపూడి గ్రామానికి వచ్చి వివాహిత ఇంటికి చేరుకొని పలకరియగా మొహం చాటేసిందని మనస్థాపానికి గురై ఎలుకల వేస్ట్ పాయిజన్ మింగాడు స్థానికులు గమనించి వైద్యం కోసం బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు.

# అన్నింటా ప్రతిభ కనబరుస్తున్న వాసవి విద్యార్థులు




మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక మార్కాపురం లోని వాసవి విద్యానికేతన్ విద్యార్థులు శ్రీ సత్యసాయి సేవా సమితి వారు శ్రీ సత్యసాయి బాబా జయంతి సందర్భంగా నిర్వహించిన వ్యాస రచన పోటీలలో మార్కాపురం వాసవి విద్యార్థులకు 8 బహుమతులు వరించాయి. స్థానిక ఎన్. ఎస్ నగర్లోని సత్యసాయి పరన్ లో శ్రీసత్యసాయి బాబా జయంతి వేడుకలలో విద్యార్థులకు బహుమతులు మరియు ప్రశంసా మణాలు అందజేశారు. 'అలాగే' గ్రంథాలయ వారోత్సవాలలో కూడా వాసవి విద్యానికేతన్ విద్యార్థులు వ్యాస రచన, పాటలు, వకృత్వ, చిత్రలేఖనం మొదలైన పోటీలలో పాల్గొని మొత్తం 15 బహుమతులు సాధించారు. ఎక్కడ ఎటువంటి పోటీలలో పాల్గొన్న అన్నిట్లో ముందుండి బహుమతులు సాధిస్తున్న విద్యార్థులను ప్రిన్సిపల్ డైరెక్టర్ కే.రంగయ్య, ఏవో. కె.రంజిత్ కుమార్ ప్రశంసలు అందించారు. ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు హర్షం వ్యక్త పరిచారు.

# ఆన్లైన్లో మోసాలను నమ్మొద్దు: ఎస్ఐ కె.మాధవరావు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: స్థానిక మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు సైబర్ నేరాలపై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఎస్సై కె మాధవరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ మోసాలు రోడ్డు ప్రమాదాల నివారణలో యువత పాత్ర డ్రగ్స్ వ్యతిరేక పనులు మహిళపై నేరాలు వంటి వాటిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థిని విద్యార్థులు వాళ్ళ తల్లిదండ్రులు వారి కుటుంబ సభ్యులకు పలు జాగ్రత్తలు సూచనలు తెలియజేశారు గ్రామాల్లో అవాంఛనీయ సంఘటనలు జరుగుతుంటే తగిన సమాచారం పోలీసు సిబ్బందికి తెలియజేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యా యులులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు .

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై రమేష్‌బాబు



మద్దిపూడి, మేజర్‌న్యూస్: సైబర్ నేరాలపై అప్రమ త్తంగా ఉండాలని, ఆన్లైన్లో పరిచయం లేని వ్యక్తులను తో మాట్లాడరాదని ఎస్సై రమేష్ బాబు విద్యార్థులకు సూచిం చారు. శనివారం రావెల వారి పాలెం లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయము లో బాలికలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. మంచి నడవడికతో మెలగాలని, శ్రద్ధతో చదవి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలపై అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కాపు కార్తీక వన సమారాధన




బాపట్ల, మేజర్‌న్యూస్: కాపు కార్తీక మాస వన సమారాధన నేడు బాపట్ల మండలం ముత్తయ్య పాలెం పరిధిలో ఆదర్శనగర్ జెడి మామిడి తోటలో మాజీ కేంద్రమంత్రి శాసనమండలి సభ్యులు డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ ముఖ్య అతిథులుగా ఎం భాస్కరరావు చైర్మన్ ఆల్ ఇండియా యూనియన్ బ్యాంక్ పెన్షనర్స్ అసోసి యేషన్, ఏనుగు చైతన్య మురళి డిప్యూటీ కమిషనర్ ప్రొఫెషనల్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్, డాక్టర్ ఇమ్మడిశెట్టి మారుతి ప్రసాద్ కార్డియాలజిస్ట్ గుంటూరు, డాక్టర్ మెండు అవంతి, డాక్టర్ శంకర శెట్టి కొండలరావు, డాక్టర్ కంఠ జగదీష్ తదితరులు పాల్గొని పేద విద్యార్థులకు ప్రోత్సాహ బహుమతులు అందిస్తారని, విద్యార్థులకు మహిళలకు ఆటల పోటీ లు నిర్వహించే బహుమతులు ఇస్తారని తెలిపారు బాపట్ల కాపు సేవ సంఘం అధ్యక్షుడు ఇక్కుర్తి శ్రీనివాసరావు.

## ప్రమాదవశాత్తూ విద్యుత్ షాక్‌తో ఒకరి మృతి



కంభం, మేజర్‌న్యూస్: కంభం మం డలం ఎ.ల్. కోట గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. విద్యుత్ షాక్ తో రైతు తాటికొండ ప్రసాద్ (45 ) అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రసాద్ పొలంలో గడ్డి కోసుకుంటూ ఉండగా షార్ట్ సర్క్యూట్ వలన విద్యుత్ స్తంభంపై ఉన్న విద్యుత్ తీగలు తెగి మీద పడడంతో ప్రసాద్ అనే రైతు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారాన్ని అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని జరిగిన సంఘటనను పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పంచాయతీ పనులు డిజిటలైజేషన్ పూర్తి చేయాలి: డీపీఓ



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల కేం ద్రమైన తాళ్లూరు సచివాలయం ను జిల్లా పంచాయతీ అధికారి గొట్టిపాటి వెంకట నాయుడు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పంచాయతీలో ప్రతి పనికి వా డే నిధులను ప్రతిదాన్ని డిజిట లైజేష న్.చేయాలి అని అన్నారు. ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని ఆ యన సచివాలయ అధికారులను ఆదేశం చారు. కంప్యూటరీకరణను ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది న్నారు. . ఈ కార్యక్రమంలో ఎంపిడీవో కే సుందర్ద రామయ్య. పంచాయతీ కార్య దర్శి డి కళ్యాణ్ సిబ్బంది పాల్గొన్నారు.

# మండల పరిషత్ కార్యాలయాన్ని సిఈవో ఆకస్మిక తనిఖీ

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మద్దిపాడు మండల పరి షత్ కార్యాలయాన్ని జెడ్పి సీఈవో చిరంజీవి శనివారం ఉదయం ఆకస్మికంగా సందర్శించారు. ఈ క్రమంలో ఆయన కార్యాలయ భవనాలు పరిశీలించారు. ఎంపీడీవో కార్యాలయం పరిధిలో ఉన్న స్థలాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన కార్యాలయంలో హాజరుపట్టీ, కార్యాలయ పరిస్థితిని గమనించారు. ఫైల్ ఎక్కువగా ఉండటంతో బీరువాల పై పెట్టిన ఫైళ్లను తొలగించాలని వాటిని ఐరన్ బాక్స్‌లో భద్రపరుచుకోవాలని సూచనలు చేశారు.ఆ క్రమంలో



హాజరు పట్టి పరిశీలించిన ఒకరిద్దరు హాజరు కాకపోవడం గమనించి ఎంపీడీవోను వివరణ కోరారు. ఎంపీడీవో వి.జ్యోతి కార్యాలయ సిబ్బంది ఒకరు ట్రెజరీకి వెళ్లారని, మరొకరు ఒంగోలు నుండి మెటీరియల్ తీసుకు రావడానికి వెళ్లారని తెలియజేశారు. అనంతరం ఆయన కార్యాలయం పరిసర ప్రాంతాలను గమనించి పలు సూచనలు ఎంపీడీవోకు తెలిపారు. కార్యాలయ సిబ్బంది, సచివాలయ ఉద్యోగస్తులు సమయపాలన చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

# అవినీతి ఆదానీని అరెస్టు చేయాలి : సిపిఎం బృందం ఆందోళన




ఒంగోలు, మేజర్‌న్యూస్: భారీ ఎత్తున అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న అదానిని తక్షణమే అరెస్టు చేయాలని, అదాని గ్రూపుతో విద్యుత్తుతో పాటు రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న అన్ని రకాల ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఒంగోలు సాగర హెూటల్ సెంటర్ నందు సిపిఎం ఒంగోలు నగర కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి నగర కార్యదర్శి వర్గ సభ్యులు జీ. రమేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ సెకి నుండి రాష్ట్ర డిస్కాములు పెద్ద ఎత్తున విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేసుకునేందుకు అదానీ గ్రూప్ భారీ ముడుపులు చెల్లించిందని అమెరికా కోర్టులో వ్యాజ్యం నమోదు నేపథ్యంలో సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సిపిఎం నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ అదాని గ్రూపుకు కేటాయించిన భూములను, ప్రజల సంపదను తీసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు, జిల్లా నాయకులు కె. రమాదేవి, వి. బాలకోటయ్య, నగర నాయకులు టి. మహేష్, ధారా వెంకటేశ్వర్లు, దామా శ్రీనివాసులు, విశ్వసేన్, రాజేశ్వరి, కొర్నే పాటి శ్రీనివాసరావు, జి. బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మోడీకి జై కొడుతున్న ఓటర్లు : యోగయ్య యాదవ్

ఒంగోలు, మేజర్‌న్యూస్ :దేశ ప్రధాని నరేంద్ర మోడి పాలనకు ఓటర్లు అద్భుత ఫలితాలు ఇస్తున్నారని బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్ అన్నారు. ఇటీవల మహారాష్ట్ర, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాలలో జరిగిన ఎన్నికల ఫలితాలు శనివారం వెలువడ్డాయి. మహారాష్ట్రలో బిజెపి ఘన విజయంపై ఒంగోలులో యోగయ్య యాదవ్ ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు సంబరాల్లో మునిగిపోయారు. చర్చి సెంటర్ వద్ద బాణా సంచా కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా యోగయ్య యాదవ్ మాట్లాడుతూ మహారాష్ట్రలో కనీవినీ ఎరుగని రీతిలో బిజెపి విజయ ఢంకా మోగించి మోడీ నాయకత్వాన్ని



మరొక్క సారి బలం నిరూపించిందన్నారు. ఎన్నికలు జరిగిన అన్నిచోట్లా అవకాశవాద పునాదుల మీద ఏర్పడిన కాంగ్రెస్ పార్టీకి మహారాష్ట్ర ఉత్తర ప్రదేశ్ ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టారని, ఈ రోజు ఫలితాలు జాతీయ వాదానికి అనుకూలంగా వచ్చాయన్నారు. రాహుల్ గాంధీ దేశ ప్రజలను కులాలవారీగా విభజించాలని చూస్తూ ప్రపంచ దేశాలలో భారత దేశ పరువు తీస్తున్నాడన్నారు. ఈ ఫలితాలు చూచిన తరువాతైనా కాంగ్రెస్ పార్టీ కుహనా లౌకిక వాదులుకు గుణపాఠం రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బొద్దులూరి ఆంజనేయులు, నేతలు సీతారామయ్య, రాయపటి అజయ్, మాకినేని అమరసింహ, అనిల్, విజయ్, మోడీ, ఆంజనేయులు, రవి యాదవ్, మధు యాదవ్, ఎస్. రాజేష్ వర్మ, కటారి సుధాకర్ యాదవ్, రాజు యాదవ్, పి. ప్రసాదరావు, గుజ్జుం సత్యనారాయణ, గుజ్జుం రంగనాథ్, శివ, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# భైరవకోన సందర్శించిన విశ్రాంత ఐఏఎస్ అధికారి కరికాల వళవన్



సిఎస్ పురం, మేజర్ న్యూస్: ప్రసిద్ధిగాంచి ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో శనివారం విశ్రాంత రాష్ట్రప్రభుత్వ దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కరికాలవళవన్ ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ముందుగా స్థానిక జలపాతం వీక్షించిన అనంతరం దేవస్థానం కార్యనిర్వాహణాధికారి డి.వంశీ కృష్ణారెడ్డి, నిర్వాహకులు ముప్పాళ్ల శ్యామ సుందరరాజు అధ్వర్యంలో అర్చకులు మంత్రోచ్చరణాలమధ్య విశ్రాంత అధికారి కరికాలవళవన్ కు స్వాగతం పలుకగా అనంతరం శ్రీత్రిముఖదుర్గ భర్గులేశ్వరస్వామి, కాలభైరవేశ్వరస్వామి, నగరేశ్వరస్వామి ఇతర శివలింగాలను దర్శించుకుని అభిషేకం కుంకుమార్చన పూజలు చేశారు. అనంతరం దేవస్థానం ఇఓ డి.వంశీకృష్ణారెడ్డి,నిర్వాహకులు ముప్పాళ్ల శ్యామ సుందరరాజు అధ్వర్యంలో అర్చకులు విశ్రాంత ప్రభుత్వ అధికారి కరికాల వళవన్ ను పూలమాలలతో దేవస్థానం పట్టువస్త్రాలతో సత్కరించి ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో విశ్రాంత రాష్ట్రప్రభుత్వ అధికారి కరికాల వళవన్ వెంట ఇఓ డి.వంశీకృష్ణారెడ్డి, నిర్వాహకులు ముప్పాళ్ల శ్యామ సుందరరాజు, ట్రస్టుబోర్డు మాజీచైర్మన్ యం.వి.నరస రాజు, అర్చకులు, దేవస్థానం సిబ్బంది ఉన్నారు.

# పోలీస్‌స్టేషన్‌లను సందర్శించిన నెల్లూరు జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు సబ్ డివిజన్ ఆఫీసు, కందుకూరు టౌన్, రూరల్, ఉలవపాడు స్టేషన్ ల పరిధిలోని గ్రేవ్ కేసుల రికార్డులు నెల్లూరు జిల్లా ఎస్పీ జి కృష్ణ కాంత్ పరిశీలించారు. పోలీసు స్టేషన్స్ మ్యాప్, చార్ట్‌ను, స్టేషన్ పరిధిలో ఉన్న పరిస్థితులు, శిథిలావస్థలో ఉన్న వాహనాలను పరిశీలించి, కోర్టు అనుమతితో వేలం వేయాలని ఆదేశాలు ఇచ్చారు. సిబ్బంది, అధికారుల సంక్షేమం, సమస్యలపై ఆరా తీసారు. ఎస్సీ ఎస్టీ, పోక్సో హత్య, లైంగిక, వరకట్న వేధింపుల కేసులపై పలు సూచనలు చేసి, అలసత్వం లేకుండా దర్యాప్తు వేగవంతం చేయాలని ఆదేశాలు. నిందితులకు కోర్టులో కఠిన శిక్షలు పడాలి అన్నారు. హైవేపై రోడ్డు ప్రమాదాల నివారణకు



ప్రత్యేక శ్రద్ధ చూపాలని సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేసి ప్రమాదాలను తగ్గించాలన్నారు. ప్రత్యేక బృందాలతో కోల్పోయిన ప్రాపర్టీ రికవరీపై దృష్టి సారించాలి. నేరాల నియంత్రణకు రౌడీ షీటర్స్, పాత నేరస్తులపై నిఘా ఉంచి, వారికి తప్పక కౌన్సెలింగ్ ఇవ్వాలి. గ్రామాలను సందర్శించి సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని,స్కూల్స్, కళాశాలలో క్రైమ్ ఎగైనెస్ట్ ఉమెన్, సైబర్ నేరాలు, చట్టాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశాలు ఇచ్చారు.ఈ సందర్శనలో జిల్లా యస్. పి., ఎస్ బి డి ఎస్ పి శ్రీనివాస రావు, సంబంధిత సబ్ డివిజన్ అధికారులు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సనాతన బోర్డు కాదు.. సామాజిక న్యాయ బోర్డు కావాలి




ఒంగోలు, మేజర్‌న్యూస్ :ఏ ధర్మమైన సైన్స్‌కు కట్టుబడి ఉంటుందో అదే నిజమైన ధర్మమని, అటువంటి న్యాయం కేవలం సామాజిక న్యాయం వలనే సాధ్యమని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో దళిత హక్కుల పోరాట సమితి ప్రకాశం జిల్లా సమితి ఆధ్వర్యంలో శనివారం సనాతన ధర్మమా...? సామాజిక న్యాయమా...? అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు పూర్ణ కంటి తిరుమలయ్య అధ్యక్షత వహించారు. సదస్సుకు ముఖ్య వక్తగా హేతువాది, సాహితీ విమర్శకులు ముత్తెటి రవీంద్రనాథ్ హాజరై మాట్లాడుతూ సనాతన ధర్మం అంటే పుట్టుక లేనిది అన్నారు. ఇది కేవలం ఒక నమ్మకం మాత్రమే అన్నారు. డిహెచ్పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్ మాట్లాడుతూ నేడు ప్రజలకు కావాల్సింది సనాతన ధర్మ బోర్డు కాదని, సామాజిక న్యాయ బోర్డు అని అన్నారు. ఈ సదస్సులో సామాజిక హక్కుల వేదిక జిల్లా కన్వీనర్ ఎంఎల్ నారాయణ, రిటైర్డ్ ఆర్డీవో పేరయ్య, గద్దల బాలకోటయ్య, ముత్తన అంజయ్య, డాక్టర్ సంత వేలూరి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సుజన్ మాదిగ ఫిర్యాదుపై డిఆర్ఓ విచారణ

## ఎక్సైజ్ ఈఎస్ ఖాజాఉద్దీన్, సిబ్బందిపై కొనసాగిన విచారణ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : లిక్కర్ అమ్మకాలలో రెండు కోట్ల మేర నిధులు గోల్ మాల్ అయ్యాయని, దీంతో పాటుగా సిబ్బంది బదిలీలలో పెద్ద ఎత్తున అవినీతి చోటు చేసుకుందని, ఎక్సైజ్ సూపరెండెంట్ మరియు సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ ఆధ్వర్యంలో గత వారం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాకి ఫిర్యాదు ఇవ్వడంతో విచారణ అధికారిగా డిఆర్ఓ బిసిహెచ్ ఓబులేస్‌ని నియమించారు. శనివారం డి.ఆర్.ఓ ఛాంబర్‌లో ఎక్సైజ్ ఈ.ఎస్ ఖాజావుద్దీన్, సిబ్బందిపై విచారణ జరిగింది. ఈ సందర్భంగా సుజన్ మాదిగ పలు అంశాలను లేవనెత్తారు. లిక్కర్ అమ్మకాలలో గోల్ మాల్ చేసిన నిధులు ప్రభుత్వ ఖజానాకు చేరలేదని, అదేవిధంగా సిబ్బంది బదిలీలలో దళిత ఉద్యోగులను నిబంధనలకు విరుద్ధంగా సుదూర ప్రాంతాలలో బదిలీ చేయటమేమిటి అని ప్రశ్నించారు. ఐదేళ్లు ఒకే చోట ఉన్న ఎక్సైజ్ సిబ్బందిని బదిలీ చేయకుండా, ఉన్నచోటనే ఉంచటం ఏమిటని విచారణ అధికారి 'డిఆర్ఓ' బి.సీ.హెచ్ ఓబులేసు ఎదుట ఎక్సైజ్ అధికారులను ప్రశ్నించారు. బుధవారం వరకు సమయం ఇవ్వాలని పూర్తిస్థాయి వివరాలు అందజేస్తానని ఈ. ఎస్ ఖాజావుద్దీన్ డిఆర్ఓకి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంక్షేమ పోరాట సమితి నాయకులు మంద సుధాకర్ మాదిగ, త్యాగరాజు, సురేష్, రాజశేఖర్ పాల్గొన్నారు.

# పంచాయతీల్లో వివరాలు త్వరగా నమోదు చేయాలి

మద్దిపాడు, మేజర్ న్యూస్: మండలంలోని అన్ని పంచా యతీల్లో హౌస్ హెూల్డ్ సర్వే వివరాలు త్వరితగతిన స్వర్ణ పంచాయితీ యాప్‌లో నమోదు చేయాలని డిపిఓ గొట్టిపాటి వెంకట నాయుడు అన్నారు.



శనివారం ఆయన ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణ పంచాయతీ యాప్‌లో ఈ నెలాఖరులోపు పూర్తి వివరాలు నమోదు చేయించాలని ఆ విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో వి.జ్యోతిని యు.ఓ.పి.ఆర్. డి. రఘుబాబును ఆదేశించారు. ముందుగా ఆయన మండలంలోని ఏడుగుండ్లపాడు, గుండ్లా, సీతారాంపురం గ్రామ పంచాయతీల సందర్శించారు. ఈ క్రమంలో స్వర్ణ పంచాయితీ యాప్‌లో వివరాలు నమోదు అవుతున్న తీరును పరిశీలించారు. కార్యక్రమంలో ఆయన వెంట ఆయా గ్రామపంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

# విధాన్ సే సమాధాన్‌పై మహిళలకు అవగాహన



కంభం మేజర్‌న్యూస్: మండల ఎంపీడీవో కార్యాలయంలో శనివారం జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో మహిళలకు సమస్యలపై ఏవిధంగా పోరాడాలి లిచట్టాలు ఎవరికీ చుట్టాలు కాదని మహిళల, బాలికల పట్ల జరుగుతున్న అఘాయిత్యాలు తదితర అంశాలపై గిద్దలూరు జూనియర్ సివిల్ జడ్జి ఓంకార్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలని మీకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ఎవరికి భయపడకుండా పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని మహిళల భద్రత పట్ల భారత రాజ్యాంగంలో అనేక సెక్షన్లు ఉన్నాయని వాటిని వివరించడానికి ఈ కార్యక్రమం చేపట్టామని సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నేషనల్ లీగల్ సర్వీసెస్ కమిటీ (ఢిల్లీ), జిల్లా జడ్జి, స్టేట్ లీగల్ కమిటీ ఆదేశాల మేరకు మేము అందరం కలిసి మీకు న్యాయవ్యవస్థ గురించి వివరించడానికి 15 రోజులుగా కష్ట పడుతున్నామన్నారు.

ఈ కార్య క్రమంలో గిద్దలూరు కోర్టు స్టాఫ్ ఉషశ్రీ, గిద్దలూరు జూనియర్ సివిల్ జడ్జి ఓంకార్, సీనియర్ లాయర్లు మొగల్ హాజరాంబి, కె.సత్య సులోచన, లేబర్ ఆఫీసర్ కాశీ నాయక్, ఎంపీపీ చెగిరెడ్డి తులసమ్మ, తహసిల్దార్ కిరణ్, ఎంపీడీవో వీరభద్రాచారి, సిపిడిఓ నిలోఫర్ బేగం, ఎంఈఓ మాల్యాద్రి, కె శార్వాణి, ఏపీఎం మాధవి, సీసీ షేక్ ఫాతిమా (తెలుగు ఎంఎస్ క్లస్టర్), ఏపీవో ఏడుకొండలు, పోలీసు సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## 82 మంది రోగులకు వైద్య సేవలు అందించిన వైద్యాధికారులు



ఉలవపాడు మేజర్‌న్యూస్: శ్రీ సత్యసాయి బాబా జన్మదినోత్సవ సందర్భంగా ఉలవపాడు లోని డాక్టర్ శేషారెడ్డి కాంప్లెక్స్,సరయుస్ హాస్పిటల్ నందు డాక్టర్ యు రాజేష్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ వైద్య శిబిరంలో డాక్టర్ యు రాజేష్ షుగర్ బిపి,థైరాయిడ్,నెమ్ము,గుండె సంబంధిం చిన 48 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి సేవలు అందించారు.డాక్టర్ జె సుస్మిత కాన్పులు,గర్భ కోశ వ్యాధులకు సంబంధించి 32 మందిని రోగులను పరీక్షించి వైద్య సేవలు అందించారు.

డాక్టర్ పెద్దినేని అనుదీప్ ఎముకలు,కీళ్లు,వెన్నెముక సంబంధించిన 102 మంది వ్యాధిగ్రస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి సేవలు అందించారు.ఈ వైద్య శిబిరంలో మొత్తం 182 మంది రోగులకు వైద్యాధికారులు పరీక్షలు నిర్వహించి వారికి సేవలు అందించారు.ఈ వైద్య శిబిరంలో రోగు లకు వైద్య పరీక్షల తోపాటు మందులకు రాయితీ కల్పించారు.మండలం తోపాటు చుట్టుపక్కల మండల ప్రజలు కూడా ఈ వైద్య శిబిరంలో పరీక్షలు చేయించు కుని వైద్య సేవలు పొందారు.

## కరపత్రం ఆవిష్కరణ




దర్శి, మేజర్‌న్యూస్: రాజ్యాంగం దినోత్సవం జయప్రదం చేయాలనే కరపత్రాలు ను స్థానికఎంపీపీ గోళ్ళపాట్టి సుధారాణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్రదళిత సేన దర్శినియోజకవర్గ అధ్యక్షులు జి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 26వ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సభ జరుగుతుంది. ఆయన తెలియజేశారు. కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు ఇచ్చిన జీవోతో అన్ని ప్రభుత్వ ఆఫీసులలో మహనీయుడు భారతరాజ్యాంగనిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రసించిన 75 వ రాజ్యాంగ ఆమోద దినోత్సవం జయప్రదం చేయాలని ఆయన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఇచ్చినజీవోను అమలు చేయాలని, ఆయన ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర దళిత సేన దర్శి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రాచపూడి.మోషే, ఆర్డబ్ల్యూఎస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు చెరుకూరి కోటయ్య భవిత కేంద్రం కోఆర్డినేటర్ గోపాలుని సుబ్రహ్మణ్యం,మొలక వీరాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

సింగరాయకొండ మేజర్‌న్యూస్: సైబర్ క్రైమ్ నేరాలపై విద్యార్థులు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని ఒంగోలు డి.ఎస్.పి రాయపాటి శ్రీనివాసరావు తెలిపారు. శనివారం మండల పరిధిలోని కనుమల్ల గ్రామంలో మలినేని సుశీలమ్మ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మహిళల ఫోన్ లకు వచ్చే ఫేక్ కాల్స్ పై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఫేస్బుక్, ట్విట్టర్, వాట్సాప్ లలో వచ్చే లింకులపై జాగ్రత్త వహించి, అనుమానం వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. మహిళలు, విద్యార్థులపై జరిగే నేరాల పట్ల పూర్తిస్థాయి అవగాహన కలిగి జాగ్రత్త వహించాలన్నారు. అపరిచిత వ్యక్తులు భయపెడుతున్న, ఇబ్బందులకు గురి చేస్తున్న ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ నేరాలపై విద్యార్థులు వారి తల్లిదండ్రులకు, తోటి వారికి అవగాహన కల్పించి సమాజంలో జరిగే నేరాలను అరికట్టడంలో తమ వంతు బాధ్యత వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సింగరాయకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ హజ రత్తయ్య, ఎస్సై బి మహేంద్ర, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కె టి సి ఆధ్వర్యంలో కర్రసాము శిక్షణ

కనిగిరి, మేజర్ న్యూస్:కె టి సి ఎడ్యుకేషనల్ %డ% రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక కె టి సి స్టడీ సర్కిల్ అధ్యక్షతన ట్రైనర్ కర్రసాము సాంబయ్య పర్యవేక్షణలో ప్రతి ఆదివారం కర్రసాము శిక్షణ కార్యక్రమం జరుగుతుందని కె టి సి అధినేత డాక్టర్ కెటిసి పాపారాయుడు ఒక ప్రకటనలో తెలియజేశారు .కర్రసాము శిక్షణను 7 సం!! నుండి 60 సం!! వరకు ఎవరైనా నేర్చుకోవచ్చునని చెప్పారు .ఈ కర్రసాము శిక్షణ తీసుకోవడం వలన శారీరక దృఢత్వం, ఆత్మరక్షణ నైపుణ్యం, శారీరిక అభివృద్ధి, మానసిక అభివృద్ధి, సంతులనం, చురుకుదనం, ధైర్యం, ఆత్మ విశ్వాసం, ఆరోగ్యకరమైన రక్తప్రసరణ,ఏకాగ్రత మరియు ఓర్పు మొదలైనటువంటివి ఈ శిక్షణ తీసుకున్న వారికి అభివృద్ధి చెందుతాయని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు .

## ట్రాఫిక్ దృష్ట్యా సప్తగిరి వైజంక్షన్ వద్ద వన్-వే ట్రాఫిక్ ఏర్పాటు

మార్కాపురం, మేజర్ న్యూస్. పట్టణం నందు పెరుగుతున్న ట్రాఫిక్ దృష్ట్యా ప్రజల సౌకర్యార్థమై సప్తగిరి వై జంక్షన్ వద్ద వన్-వే చేయడమైనది. కావున ప్రజలందరూ పోలీసులకు సహకరించి సప్తగిరి వై జంక్షన్ వద్ద నుండి కంభం సెంటర్ వరకు వెళ్ళు వాహనాలు విశ్వేశ్వర హాలు, రాధాకృష్ణ థియేటర్, జువ్వి చెట్టు, శివాలయం అర్చ్, రథం బజారు నుండి అమ్మవారి శాల మీదుగా అప్సర సెంటర్ వద్ద మెయిన్ రోడ్ లో కలిసి కంభం సెంటర్ కు చేరుకోవలెను. అంతేకాక నాయుడు బజార్ నందు షాప్ యజమానులు మరియు ప్రజలు రథం బజార్ నుండి వెళ్ళవలెను. అరవింద్ ఘోష్ స్ట్రీట్ నుండి వచ్చు వాహన దారులు కుడా రథం బజార్ నందు ఎదురు వెళ్ళకుండా అమ్మవారి శాల వీది నుండి అప్షర సెంటర్ ద్వార మెయిన్ రోడ్‌లో కలిసి వెళ్ళవలెను. కావున ప్రజలందరూ గమనించి ఎదురుగా వాహనాలు నడపకుండా పోలీసు వారికి సహకరించవలసిందిగా ప్రకటనలో తెలియపరిచారు.

## పోలింగ్ బూత్‌లను తనిఖీ చేసిన తాసిల్దార్ కృష్ణారెడ్డి



పొదిలి,మేజర్‌న్యూస్: ఓటు నమోదు ప్రత్యేక భాగంగా పొదిలి లోని పలు పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ ఎంవి కృష్ణారెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎన్ని ఓటు హక్కు నమోదు దరఖాస్తులు అందా యని బిఎల్వో లను అడిగి తెలుసుకున్నారు. వీరితోపాటు ఇన్చార్జి ఆర్ ఐ కిలారి సుబ్బారావు, ఎలక్షన్ కంప్యూటర్ ఆపరేటర్ భాను ఉన్నారు.

## మహిళా మంత్రి మహిళలను అవమానపరచటం సరికాదు



కందుకూరు రూరల్, మేజర్‌న్యూస్: శాసన మండలి సమావేశాల్లో ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ బీసీ సంక్షేమ,చేనేత శాఖా మంత్రి సవిత చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలని, మహిళా లోకానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని కందుకూరు వైయస్సార్సీపి మహిళా విభాగం సీనియర్ నాయకురాళ్ళు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. శాసనమండలి సాక్షిగా మహిళలను చులకనగా మాట్లాడటం ఒక మహిళా మంత్రిగా సవితకు భావ్యం కాదని, మహిళగా ఉన్నత స్థాయి హెూదాలో ఉండి మహిళలను కించపరిచే విధంగా మాట్లాడటం అనేది మంచి పద్ధతి కాదని హితవు పలికారు. తక్షణమే మహిళా మంత్రి మహిళా లోకానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని కోరుతున్నాము అని డిమాండ్ చేశారు. వైఎస్ఆర్సిపి మహిళా విభాగం సీనియర్ నాయకురాలు తలారి ప్రసన్న కుమారి, మాజీ కౌన్సిలర్ షేక్ కరీమునిషా, జె సి ఎస్ కన్వీనర్ దేవరకొండ ఆదిలక్ష్మి, వైసీపీ నాయకురాలు తన్నీరు ధరణి తదితరులు ఉన్నారు.

## మాలల మహాగర్జన సభను విజయవంతం చేయాలి



కందుకూరురూరల్, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గ మాలల మహా గర్జన సభ కు నియోజకవర్గంలోని మాలలు,ఉమ్మడి ప్రకాశం జిల్లా లోని మాలలు, రాష్ట్రంలోని మాలలు, మాల ఉద్యమ కారులు, మాల మహానాడు నాయకులు,మాలఉద్యోగ సంఘాలనాయకులు అధిక సంఖ్య లో పాల్గొని మాలమహాగర్జన ర్యాలీ, బహిరంగసభను జయప్రదం చేయవలసిందిగా కందుకూరు నియోజకవర్గ మాల ఉద్యోగుల సంగమ్ నాయకులు కోరారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా ఉద్యోగుల సంఘ నాయ కులు, మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిల్లా, చెన్నయ్య పిలుపునిచ్చారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి: ఎస్ఐ

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : ప్రస్తుతం రోజు రోజుకు పెరుగుతున్న సైబరు నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ బి. శ్రీకాంత్ తెలిపారు శనివారం మండలంలోని నిడమానూరు గ్రామంలో కూనం రామిరెడ్డి జిల్లాపరిషత్ హైస్కూల్ విద్యార్దులకు సైబర్ నేరాలు ప్రమాదాలు చట్టాలపై అవగాహణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్బంగా ఎస్ఐ మాట్లాడుతూ రోడ్డుప్రమాదాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు గంజాయి డ్రగ్స్ వంటి మత్తుపదార్దాలకు దూరంగా ఉండాలన్నారు. బాలికలపై జరుగుతున్న నేరాలు గురించి వివరించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్దులు పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్‌లను పరిశీలించిన ఈఆర్వో



మద్దిపాడు, మేజర్‌న్యూస్ : మండలంలోని పెద్దకొత్తపల్లి, లింగంగుంట గ్రామాల్లోని పోలింగ్ బూత్లను డిప్యూటీ కలెక్టర్ ఈఆర్వో వర కుమార్ శనివారం మధ్యాహ్నం పరిశీలించారు. ఈ క్రమంలో ఆయన ఓట్ల నమోదు, మరణించిన వారి ఓట్లు తొలగించడం, బదిలీపై ఓట్ల నమోదు తదితర అంశాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆయన వెంట మండల తహసిల్దార్ సుజన్ కుమార్ బిఎల్వోలు పాల్గొన్నారు.